

2వ పేజీలో...

# భక్తి శ్రద్ధలతో వైభవంగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

పాల్గొన్న మంత్రులు పొంగులేటి, తుమ్మల


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాత వార్త

సోమవారం 16, మార్చి 2026 16 పేజీలు




**పినపాక నియోజకవర్గ ప్రతినిధి,ప్రభాతవార్త :** అధికారాలు అడ్డగోలుగా ఇచ్చేసారని బరితెగించిన అధికారులు భారీ కుంభకోణానికి పాల్పడ్డారు. ఒకటి కాదు రెండు కాదు వందల సంఖ్యలో పట్టాదారు పాసు పుస్తకాలు చిత్తు కాగితాలు తూకం వేసి అమ్మినట్లు కార్ల కోసం కాసుల కక్కుర్తి తో ఇష్టం వచ్చినట్లు పట్టాలు అమ్మేశారు. రైతును రాజును చేస్తాం అంటూ తెలంగాణ ప్రభుత్వం 2017 లో తీసుకువచ్చిన ధరణి చట్టం సన్న ,చిన్నకారు రైతులకు ఉన్న కొద్దిపాటి భూములు లాగేసుకొని బికార్లను చేసింది.1976 లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పలు రెవిన్యూ గ్రామాల్లో ప్రభుత్వ భూములు గుర్తించి సెంటు భూమి కూడా లేని రైతులకి అసైన్ పట్టాలు జారీ చేసింది.

# బరితెగింపు

2వ పేజీలో...

## ధరణి లోపాలతో “బల్క్“పట్టాలు..

ఇన్నాళ్ల పాటు ఆ భూములనే నమ్ముకుని జీవనం సాగిస్తున్న నిరుపేద రైతుల నోట్లో మట్టికొట్టిన అధికారులు ధరణి చట్టం రాగానే వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే పట్టాలు లాగేసుకున్నారు. వారసులు బతికి ఉండి వారసత్వం విభాగంలో వచ్చిన దరఖాస్తులను తుంగలో తొక్కి సంభంధం లేని వ్యక్తులను వారసులు గా తెరపైకి తీసుకువచ్చారు.మండల పరిధిలోని తోగ్గుడెం గ్రామానికి చెందిన కోమరం గోపాల్ తన తండ్రి కొమరం మంగయ్య పేరిట ఉన్న భూమి కి వారసత్వ పట్టా హక్కులు ఇప్పించాలని చేసిన దరఖాస్తు బుట్ట దాఖలు కావటంతో సమాచార హక్కు చట్టం ద్వారా తన తండ్రి భూమి హక్కులు మారిన విధానం, అందుకు

అసైన్ చట్టాలకు పాత..

మణుగూరు తహసీల్ కార్యాలయంలో భారీ కుంభకోణం..

సహా చట్టంతో వెలుగు చూస్తున్న అవినీతి చిట్టా

# అవినీతి కోట

అక్రమాల పుట్ట

ముడుపులిస్తేనే ఇక్కడ ఫైళ్లు కదిలేది

ప్రతీ పనికీ ధరల పట్టిక

పేట్రేగిపోతున్న దళారీలు

ప్రభుత్వానికి కళంకం తెస్తున్న రెవెన్యూ

**ఇల్లందు/ప్రభాతవార్త**

ఇల్లందు సబ్‌డివిజన్‌లోని ఓ రెవెన్యూ కార్యాలయం అవినీతీ అక్రమాలూ నానాటికీ హద్దులు మీరుతున్నాయి. గతంలో ఇదే జిల్లాలోని ఓ కీలక మండలంలో పనిచేసి అక్కడా వివాదాల్లో చిక్కుకుని ఉక్కిరిబిక్కిరైన అధికారి ఒకరు తన పాత వాసనలు వీడలేదు. తాను చేయాల్సిన అనేక పనులకు వెలకట్టి మరీ వ్యవస్థని భ్రష్టు పట్టిస్తున్నారనే ఆరోపణలు తీవ్రతరమవుతున్నాయి. రెవెన్యూ అన్నాక నానా సమస్యలుంటాయి. సరిహద్దు వివాదాలు, పట్టాదార్‌పాస్‌పుస్తకాల్లో తప్పొప్పుల సవరణ, విద్యార్థుల ఇన్‌కం క్యాస్ట్ రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు ఇలాంటి అవసరాలెన్నో ఈ శాఖతో ప్రజలకు నిత్యం ఉంటాయి.



2వ పేజీలో...

# యాజమాన్యమే.. కారణం...!

2వ పేజీలో...

**కొత్తగూడెం, ప్రభాతవార్త:**

కార్పొరేట్ పాఠశాలలో చేర్పిస్తే పిల్లలకు మంచి విద్యాబుద్ధులు లభిస్తాయని ఇంగ్లీషులో మంచి ప్రావిడెంట్ సాధిస్తారని మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందుతారని ఉద్దేశంతో ఎన్ని కష్టాలు బాధలు పడినాకాన్ని తల్లిదండ్రులు కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పించి తమ పిల్లలను చదివిస్తుంటారు. తల్లిదండ్రుల కష్టాన్ని తమ పిల్లల ఎదుగుదలను చూసి మర్చిపోతారు. అయితే వీళ్ళకు వేలు ఫీజులు వసూలు చేసుకుని ర్యాంకుల లక్ష్యంగా విద్యార్థులపై మిత్రులకు గురిచేస్తూ వారు తీవ్ర మనోవితకు గురికావడానికి కారణం అవుతున్నారు. రాంక్లు సాధించే విద్యార్థులను ఒక సెక్షన్ లో పెట్టి చదువులో కొంత వెనుకబడిన వారిని వేరొక సెక్షన్ లో ముంచి ఇలా విద్యార్థుల మధ్య వ్యత్యాసం చూపించడంతో ఆ విధంగా కూడా విద్యార్థులు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు... ర్యాంకులు సాధించకపోతే వారాసుల విద్యార్థులే కారినట్టు అసలు మనుషులే కారునట్లు యాజమాన్యాలు వింత ధోరణితో ప్రవర్తించడంతో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో చదివి విద్యార్థులు పుస్తకాలు మోసే యంత్రాల

విద్యార్థిని మానసికంగా హింసించిన శ్రీ చైతన్య

చిన్న తప్పుకు పెద్ద శిక్షనా

కాళ్ళు.. వెళ్ళు పడినా కనికరించని వైనం

ఆ తల్లి కి తీరని గర్భశోకం...

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.?

# బరితెగింపు....

### మొదటి పేజీ తరువాయి..

గాను మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న ఆధారాలు ఇప్పించాలని కోరిన ధరఖాస్తుకు స్థానిక అధికారులు మతులు పోయే సమాచారం ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. అసైన్ పట్టాల మార్పిడి లో వారు అనుసరించిన విధానం బహుశా రెవిన్యూ పెద్దలను, ప్రభుత్వాన్ని కూడా చట్టాలు బతికే ఉన్నాయా అనే ప్రశ్న సంధించుకునే పరిస్థితి కల్పించాయి. వస్తు మార్పిడి, కొనుగోలు లో వాడుక లో ఉన్న బల్క్ అనే పదం వాడేసి 201718 లో బల్క్ పట్టాల జారీ సందర్భంగా మంగయ్య పట్టా మారిందని ఇచ్చిన సహ చట్టపు సమాధానం తో రెవిన్యూ అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం పడుతుంది. వారసత్వపు పట్టాల కోసం దశాబ్దాలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పలువురు రైతులు అన్ని ఆధారాలు సమర్పించిన ఎందుకు రావటం లేదో అని తలలు పట్టుకు కూర్చుంటే ఒక్క పదం వాడేసి బల్క్ పట్టాలు ఇచ్చేసాం అంటున్న రెవిన్యూ యంత్రంగాన్ని ఎలా అర్థం చేసుకోవలో అంతుపట్టటం లేదు. ఒక అంచనా ప్రకారం మణుగూరు లోని రియల్ మాఫియా తో అంట కాగిన తహసీల్దార్ వ్యవస్థ కోట్ల రూపాయల లంచాలతో భారీ భూ కుంభకోణం చేసినట్లు ఆధారాలు బయట పడుతున్నాయి. ప్రభుత్వం ప్రజాప్రయోజనం ఆశించి ప్రభుత్వ భూములు గా గుర్తించిన పలు భూములు బోర్డులు పెట్టడం ,తీయటానికే పరిమితం కాగా సదరు భూములు అనుభవిస్తున్న నిరుపేద గిరిజనులు నిలువ నీడ లేని వారిగా మార్చేసి డబ్బున్న బినామీలకు, భూస్వాములకు అసైన్ పట్టాలు ఇచ్చే విధానం మణుగూరు లో తప్ప మరెక్కడా లేదేమో.ఇక్కడ రెవిన్యూ చట్టాలు పనిచేయటం లేదు,అధికారులు మాట వినడం లేదు డబ్బు మాత్రమే పని చేస్తోంది.సహ చట్టం తో వెలుగు చూసిన బల్క్ పట్టాలు ఎందరి జీవితాల్లో చీకట్లు నింపాయో ,అవి మారిన తీరు ,మార్చుకున్న వారి వివరాలు సవివరంగా ప్రభాతవార్త అందించబోతుంది.

# అవినీతి “కోట”

### మొదటి పేజీ తరువాయి..

కాగా పెద్దఎత్తున దళారీలు వ్యవస్థని హైజాక్ చేసి యంత్రాంగాన్ని తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నట్లు బయట అసహనం పెరుగుతున్నది. ఎవరికి ఏ అవసరం వచ్చినా నేరుగా వీళ్ళని సంప్రదించి రేటు మాట్లాడుకుంటే తప్ప గతిలేని రాక్షస పాలన సాగుతున్నదనే నిస్పృహ ఇక్కడ పేరుకుపోతున్నదంటే పరిస్థితి ఏ స్థాయికి చేరిందో ఊహించవచ్చు. పోనీ ఆ మీడియేటర్లకు డబ్బు పారేస్తేనైనా పనులు సక్రమంగా జరుగుతున్నాయా అంటే అదీ లేదనే విమర్శలు ప్రతీచోటా వినిపిస్తున్నాయి. ఎందుకంటే వాళ్లకి నచ్చిన వ్యక్తులకు మాత్రమే “సార్‌దగ్గర” ఫైళ్ళు కదులుతాయని.,లేకపోతే ఏదో పనికిమాలిన సాకులు చెబుతూ కొర్రీలు పెట్టించి నానా హింసా పెడుతున్నట్లు కొందరు బాధపడుతున్నారు. ఇలా ఒకటి కాదు కార్యాలయం యావత్తూ ప్రైవేటు వ్యక్తుల కబంధహస్తాల్లో బానిసగా మారిందంటున్నారు. ప్రత్యేకించి రెవెన్యూ వ్యవస్థని ప్రక్షాళణ చేశామని, ఇదివరలో ప్రజలు అనుభవించిన అవస్థలు ఇకపై ఉండవంటూ కాంగ్రెస్ సర్కార్ గద్దెనెక్కిన తర్వాత వేదికలన్నింటిమీదా ప్రకటిస్తూ వచ్చింది. కానీ ఆ జాడలేవీ ఇక్కడ మచ్చుకైనా కానరావడంలేదు.

**ఇంటిలిజెన్సీ ఆరా**

అనేక రోజులుగా ఆరోపణలు తీవ్రస్థాయిన పెల్లుబుకుతున్న నేపథ్యంలో ఈ అవినీతి “కోట” పై ఇంటిలిజెన్సీ ఆరా తీస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఈ అంశంలో ప్రధానమైందేమంటే..“సార్” తాజా అక్రమాస్తుల చిట్టా సిద్ధమవుతున్నదట. ఎక్కడెక్కడ ఆస్తులు కూడబెట్టారో.,వీరి బినామీలెవరో కూపీ తీసి ప్రభుత్వానికి ఆ వివరాలు సమర్పించే పనిలో వాళ్ళు ఉన్నారట. ఐతే ఎవరో అజ్ఞాత వ్యక్తులు పక్కా సమాచారాన్ని సమకూరుస్తున్నారని, సార్ తో మరి వీళ్ళకున్న మనస్పర్ధలేంటో తెలియదు గానీ.,ఇంటిలిజెన్సీకి పూర్తిస్థాయిలో సమాచారం అందిస్తున్నారని వినికిడి. ఇప్పటికైనా కలెక్టర్ స్థాయి అధికారులు స్పందించి.,బాధితులను గుర్తించి.,అసలీ ఆరోపణలు అక్రమాస్థుల వ్యవహారాలపై లోతైన విచారణ జరిపి నిజాలు తేల్చాలని ప్రజలంతా కోరుతున్నారు.

# యాజమాన్యమే కారణం...

### మొదటి పేజీ తరువాయి..

మారిపోతున్నారు. చిన్న తప్పులు సైతం భూతద్దంలో చూసి విద్యార్థులకు పనిష్మెంట్ రూపంలో సెక్షన్లే కాదు క్యాంపస్లను కూడా మార్చేస్తుండడంతో చాలామంది విద్యార్థులు పైకి చెప్పుకోలేక లోలోపలే కుమిలి పోతున్నారు. అందుకే పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైందని పలువురు చెప్తున్నారు. యాజమాన్యమే పరోక్షంగా విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైనట్లు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

**కాళ్లా.. వెళ్లా పడినా కనికరించని వైనం**

సార్ నా కొడుకు చేసింది తప్పే... కానీ ఆ తప్పుకి ఇంత పెద్ద పనిష్మెంట్ ఇవ్వద్దు.. ఇదే క్యాంపస్ లో ఉండి మంచిగా చదువుతాడు ఇకనుండి తన ప్రవర్తన మార్చుకుంటాడు. అని నా తల్లి కాళ్ళవెల్లా పడింది... అయినా కానీ యాజమాన్యం తీరు మార్చుకోలేదు అందుకే లక్ష్మీ ్మదేవి పల్లి శ్రీ చైతన్య బ్రాంచ్ లో ఉన్న నితీష్ ని భజన మందిర్ బ్రాంచ్ కు మార్చారు. అప్పటినుండి ఒక కొత్త ప్రపంచం... అక్కడి వారు ఎవరు తనతో మాట్లాడడం లేదని టీచర్లు కూడా తనను వేధిస్తున్నారని తాను అక్కడ ఉండలేకపోతున్నాను అంటూ తన తోటి స్నేహితులతో ప్రతిరోజు చెప్పుకొని సదర్ విద్యార్థి బాధపడేవాడని కన్నీరు మున్నీరుగా వినిపిస్తూ స్నేహితులు చెప్పారు. కాయకష్టం చేసుకుని తన కొడుకుని చదివించుకుంటున్న తల్లి ప్రిన్సిపల్ యాజమాన్యం కాళ్ళ మీద పడినా గాని ఎవరు కనికరించకపోవడంతోనే తన కొడుకు తీవ్రమైన స్థాపన గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లి కన్నీరు మున్నీరుగా వినిపిస్తుంది. ఎవరిని చెప్పినా తన కొడుకు తిరిగి రాలేదని ఆ తల్లి గుండె లభిసేలా రోదిస్తోంది. తన కొడుకుని ఒక్కసారి చూపించండి మరలా బ్రతికించండి అంటూ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాల నిలదీస్తోంది. దేవుడనేవాడు కచ్చితంగా ఉంటే ఈ తల్లి శాపం తగులుతుందంటూ విలపిస్తుంది.

**కొడుకు మరణంతో ఒంటరైన తల్లి...**

ఇన్ని రోజులు ఎన్ని కష్టాలైన భరించి తన జీవితంతో విధి ఆడిన వింత నాటకంలో ఓడిపోకుండా ధైర్యంగా నిలబడి తన కొడుక్కి ఒక మంచి భవిష్యత్తును ఇవ్వాలని ఉద్దేశంతో మా తల్లి పడిన తపన వ్యర్థమైంది. తన కొడుక్కి మంచి విద్యార్థి అందించాలని ఉద్దేశంతో తన స్వగ్రామం వదిలేసి లక్ష్మీ ్మదేవి పల్లి మండలం అశోక్ నగర్ లో అద్దె ఇంట్లో ఉంటుంది టైలరింగ్ చేస్తూ దానిపై వచ్చే డబ్బులతో కుటుంబ పోషణ కొడుకు చదువును కొనసాగిస్తుంది ఇప్పుడు ఆ తల్లికి మోవిలేని కష్టం ఎదురైంది ఎవరిని సూటి పోటీ మాటలతో చిత్రహింసల గురిచేసిన అన్నింటిని భరించి తన కొడుకు ఉన్నాడులే అనే ధీమాతో ఉన్న ఆ తల్లి ఇప్పుడు వంట అయింది మిగతాను ఎవరికోసం బ్రతకాలి అంటూ బోరున రోదిస్తోంది. టేకులపల్లి మండలం కోయగూడెం కు చెందిన మోనిక తన కొడుకును చదివించేందుకు లక్ష్మీ ్మదేవిపల్లి మండలం లోని అశోక్ నగర్ లో ఉండి టైలరింగ్ చేస్తూ చదివిస్తోంది. ఇటీవల పదో తరగతి చదివే నితీష్ ని వేరే సెక్షన్ కు మార్చారు. తాను ఉండే సెక్షన్ నుండి కే 2 సెక్షన్ కు మార్చారు. దాదాపు మూడు నెలలుగా ఈ పాఠశాల లో వేధింపులకు గురి చేస్తున్నారని తోటి విద్యార్థులు, తల్లి ఆరోపిస్తోంది. లక్ష్మీ ్మదేవిపల్లి స్కూల్ నుండి కొత్తగూడెం లోని మరో క్యాంపస్ కు అతన్ని మార్చారు. దీనితో అవమానానికి గురైన ఆ విద్యార్థి తల్లి ఇంటిలో లేని సమయం ఇంట్లో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాలడ్డాడు. తన క్లాస్ మేట్స్ ను తరచు ఇతను కలసి ఆవేదన వ్యక్తం చేశాడని కంట తడి పెట్టారు. ఇప్పుడు ఆ తల్లికి న్యాయం ఎవరు చేస్తారు. కార్పొరేట్ శక్తులకు బలైన నితీష్ ఆత్మకు శాంతి కలుగుతుందా అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

**యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.?**

విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన పాఠశాల యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. చిన్న తప్పు చేస్తే వేరే బ్రాంచ్ కు మార్చడం జీర్ణించుకోలేక మూడు నెలల పాటు మనోవేదన గురైన నితీష్ ఏకంగా ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడేంత మానసికంగా కృంగిపోవడానికి ప్రధాన కారణం యాజమాన్యం ఒత్తిడి అంటూ ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు కేవలం డబ్బుల కోసం ర్యాంకుల కోసం కాకుండా విద్యార్థులకు మంచి విద్యను అందించడంతో పాటు వారికి ప్రశాంత వాతావరణంలో వారిపై ఎలాంటి ఒత్తిళ్ల చేయకుండా చదువు నేర్పిస్తే బాగుంటుందని చెప్తున్నారు. స్వయానా విద్యార్థి తల్లి యాజమాన్యం కాలు పట్టుకున్న కానీ కనికరించకుండా నితీష్ ని కేవలం బ్రాంచ్ నుంచి కేటు బ్రాంచ్ కి మార్చడంతోనే ని దారుణం జరిగిందంటూ పరోక్షంగా యాజమాన్యమే విద్యార్థి మృతికి కారణమంటూ ఆరోపిస్తున్నారు. జిల్లాలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు మరల మరో విద్యార్థి కార్పొరేట్ శక్తులకు బలికాకుండా ఉండాలంటే సంబంధిత అధికారులు విచారణ జరిపించి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు.





# భక్తి శ్రద్ధలతో వైభవంగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

**కొత్తగూడెం, మార్చి 15 ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం సమీపంలోని పాల్వంచ పట్టణంలోని శ్రీనివాసగిరి కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన మంత్రివర్యులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు ఇద్దరూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో వైభవంగా నిర్వహించబడింది. తదనంతరం నిర్వహించిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో మంత్రులు ఇద్దరూ భక్తులతో కలిసి కార్యక్రమాన్ని భక్తి పరవశంతో వీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు మరియు ఆశీర్వాదాలను మంత్రివర్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... శ్రీనివాసగిరి గుట్ట ప్రాంతాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రకృతి వనంలో ఉన్న ఈ పవిత్ర క్షేత్రాన్ని అటవీశాఖ సహకారంతో అభివృద్ధి చేసి గొప్ప ఈకో టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తి భావాన్ని, ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహిళా బీట్ ఆఫీసర్ ను బెదిరించిన వ్యక్తి అరెస్టు

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్ఐ శివరామకృష్ణ**

చంద్రుగొండ ప్రభాతవార్త

విధినిర్వహణలో ఉన్న బీట్ ఆఫీసర్ ను బెదిరించి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. ఆదివారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించి కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. బ్రహ్మలకుంట బీట్ పరిధిలో మహిళా బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న పూనెం లావణ్య ఈనెల 12వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో విధులు ముగించుకొని తన స్కూటీపై ఇంటికి వెళుతుండగా బెండాలపాడు గ్రామానికి చెందిన కారం సునీల్ అనే వ్యక్తి బీట్ ఆఫీసర్ కి ఫోన్ చేసి బెదిరించడం జరిగిందన్నారు. అనంతరం అతని బుల్లెట్ వాహనంపై వచ్చి మహిళా అధికారిని అడ్డగించి



ఆమె స్కూటీ తాళాలు లాక్కొని కొట్టడానికి ప్రయత్నించాడు. అక్కడే ఉన్న గ్రామస్తులు గమనించి ఆమె వద్దకు వచ్చేసరికి అతను బండిపై పారిపోయాడు. ఇదే విషయంపై ఆమె పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ శివరామకృష్ణ నిందితున్ని ఆదివారం అదుపులో తీసుకొని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచారు. అతని వద్దనుండి బుల్లెట్ వాహనం, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై శివరామకృష్ణ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దాడులు చేయడం బెదిరించడం చట్టరీత్యా నేరమన్నారు ఇలాంటి ఘటనపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆయా మందలింపుతో మాత్రలు మింగిన విద్యార్థిని మృతి..

**తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు**

ముదిగొండ ప్రభాతవార్త.

ముదిగొండ మండలంలోని వల్లభి బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. దంసలపురం గ్రామానికి చెందిన చింతకాయల శ్వేత (17). ఆమె వల్లభి బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఈ నెల 09.03.2026న శ్వేత ఆరోగ్యం బాగోలేదని హాస్టల్ నుంచి తల్లి కళ్యాణికి ఫోన్ రావడంతో ఆమెను ఇంటికి తీసుకువచ్చారు. ఇంటికి వచ్చిన తర్వాత కూడా అనారోగ్యంతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు 12వ తేదీన పల్స్ హాస్పిటల్లో, 14వ తేదీన జాగృత్ హాస్పిటల్లో చేర్పించారు. అయితే ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో శ్వేతను ఏమైందని కుటుంబ సభ్యులు అడగగా, ఈ నెల 07.03.2026న హాస్టల్లో ఆయా మందలించడంతో బాధపడి ఐరన్ మరియు పారాసెటమాల్ టాబ్లెట్లు ఎక్కువగా తీసుకున్నట్లు తెలిపింది. దీంతో మెరుగైన చికిత్స కోసం ఈరోజు హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం సుమారు 06.30 గంటలకు శ్వేత మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలి మరణానికి హాస్టల్లోని ఆయానే కారణమని అనుమానం వ్యక్తం చేస్తూ తల్లి చింతకాయల కళ్యాణి ముదిగొండ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఇన్స్పెక్టర్ మురళి ఆదేశాల మేరకు ఆన్లైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ముదిగొండ పోలీసులు తెలిపారు.

## తాటి చెట్టు పై నుంచి పడి గీతకార్మికుడు మృతి

కల్లూరు, మార్చి 15, ప్రభాతవార్త

కల్లూరు మండలం రఘునాథ గూడెం గ్రామంలో ఆదివారం ఉదయం తాటికల్లు గీత కార్మికుడు బండి నరసింహారావు (48) తాటి చెట్టు పై నుంచి జారిపడి మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే అతని స్థానికులు ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. నరసింహారావు మృతి తో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సర్పంచ్, పలువురు నాయకులు, ప్రముఖులు నరసింహారావు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబానికి ఓదార్పు అందించారు.




## విద్యుత్ షాకుకు గురై తిమ్మారావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి మృతి

ఏన్కూరు,మార్చి15, ప్రభాతవార్త :

విద్యుత్ షాకుకు గురై తిమ్మరావుపేట గ్రామపంచాయతీ కార్యదర్శి మృతి చెం దారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళ్లితే..మండల పరిధిలోని తిమ్మారావుపేట పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న లకావతు సురేష్(32 )స్వగ్రామమైన సింగరేణి మండలం మంగళ తండా నందు సురేషు ఆదివారం ఇన్వర్టర్ కు మరమ్మత్తులు చేస్తున్న సమయంలో విద్యుత్ షాకుకు గురై ప్రమాదవశాత్తు మృతి చెందారు.



అనంతరం సురేష్ భౌతిక కాయాన్ని ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన భౌతిక కాయాన్ని వారి స్వగ్రామమైన గోవిందరాలకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఏన్కూరు ఎంపీవో జేవీఎస్ నారాయణ..పంచాయతీ కార్యదర్శులు సురేష్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు..ఎంపీవో కలిసి సురేష్ పాడే మోశారు. సహచర కార్యదర్శులు..స్నేహితులు బంధువులు..గ్రామస్థులు..ప్రజాప్రతినిధులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. తిమ్మారావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆకస్మిక మృతితో గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సురేష్ మృతి పట్ల గ్రామపంచాయతీ కార్యదర్శులకు సంఘానికి తీరని లోటు అని ఏన్కూరు మండల పంచాయతీ కార్యదర్శిల సంఘం నాయకులు విచారం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా..నిత్యము కలిసి మెలిసి ఉంటూ పలు కార్యక్రమాలలో సురేష్ చురుకుగా పాల్గొనడం..పంచాయతీ కార్యదర్శిగా తిమ్మారావుపేట గ్రామస్తుల అభిమానం చురగొన్న సురేషు మృతి తీరని లోటు అని పేర్కొన్నారు .గ్రా మ పంచాయతీ కార్యదర్శి మృతి పట్ల అధికారులు. .సహచర ఉద్యోగులు సంతాపం వ్య క్తం చేశారు.

## పంచాయతీ కార్యదర్శి సురేష్ మృతదేహానికి నివాళులర్పించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:

విద్యుత్ షాక్ తో మృతి చెందిన కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన ఏన్కూరు మండలం తిమ్మారావుపేట పంచాయతీ కార్యదర్శి లకావత్ సురేష్ మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆదివారం పూలమాలవేసి నివాళులర్పించారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, షేక్ ఫత్తే మహమ్మద్, మద్దినేని రమేష్ బాబు, గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి భద్రయ్య, సర్పంచ్ బానోత్ కమల దేవయ్య, ఉప సర్పంచ్ తారా శివ, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, గుగులోత్ చింటూ, చామంతులు విశ్వనాథం, మధ్యాహ్నపు రమేష్ పాల్గొన్నారు.



## శభాష్ ... పోలీస్

**నాగులవంచ బంగారు చోరీలో దొంగ అరెస్ట్**

**రెండు రోజుల్లోనే ఛేదించిన వైనం నిందితుడు**

**శేఖర్ ను రిమాండ్ తరలింపు**

**పోలీసులను పలువురు అభినందనలు**

చింతకాని ప్రభాతవార్త మార్చి 15

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో గత 12వ తారీఖున జరిగిన బంగారు , వెండి చోరీలో చాకచక్యంగా పోలీసులు వ్యవహరించి పట్టుకొని ఆదివారం రిమాండ్ చేసి శభాష్ పోలీస్ అనిపించుకున్నారు పోలీసులు తెలిపిన వివరాల మేరకు నాగులవంచ గ్రామానికి చెందిన ఆలస్యం శ్రీనివాస్ రావు గత 12వ తేదీన ఉదయం 9 గంటల కు తన ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులు నిమిత్తం పొలం వద్దకు వెళ్లినడని.. తిరిగి ఉదయం 11 గంటల సమయంలో ఇంటికి రాగా తన ఇంటి వెనక తలుపు తెరిచి ఉందని.. శ్రీనివాసరవూ తన ఇంట్లోకి వెళ్లి బెడ్ రూమ్ లో గల ఇనుప బీరువాని చూడగా పగలగొట్టబడి ఉందని వారు అన్నారు నాలుగు బంగారు గాజులు, బంగారు నక్లెస్, ఒకటి రెండు బంగార ఉంగరాలు, వెండి పూజ సామాగ్రి 500 గ్రాములను ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగలించుకుని పోయారనే శ్రీనివాసరావు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా .. పోలీసులు కేసు నమోదు చేసి ముమ్మర దర్యాప్తు చేపట్టి క్లూస్ టీం సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు కొనసాగించడంతో 15 తేదీన చింతకాని పోలీస్ లు మత్కేపల్లి క్రాస్ రోడ్ లో వాహనాలు తనిఖీ చేయుచుండగా 11 గంటల సమయంలో ఖమ్మం వైపు నుండి బోనకల్లు వైపునకు ఒక ఆటో వెళ్తూ పోలీసు వారిని చూసి వెనక్కి తిప్పుకొని పారిపోయే ప్రయత్నం చేయగా పోలీస్ వారు వెంబడించి పట్టుకొని విచారించుగా ఆటో లో లంజపల్లి శేఖర్ అలియాస్ టోనీ తండ్రి నాగేశ్వరరావు వయస్సు 30 ముదిగొండ మండలం ముత్తారం గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు ప్రస్తుతం మిషను ఆసుపత్రి ఏరియా చర్చి కాంపౌండ్ ఖమ్మంలో కుటుంబంతో నివాసం ఉంటున్నరని తాను ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ కోసం ఎక్కువ మొత్తంలో డబ్బులు కావడంతో ఏదైనా దొంగతనం చేసి సులువుగా డబ్బులు సంపాదించి క్రికెట్ బెట్టింగ్ ఆడీ జల్సా చేద్దామని నిర్ణయించుకొని వరసగా దొంగతనానికి పాల్పడడం జరిగిందన్నారు 2024వ సంవత్స రంలో వైరాలో ఒక మహిళా మెడల లో బంగారు గొలుసులు లాక్కున్నానని పోలీసులు పట్టుకొని జైలుకు పంపించారని ...తర్వాత 2025 సంవత్స రంలో ఖమ్మం రూరల్ మండలంలోని టీఎన్జీవో కాలనీలో మహిళా మెడలో బంగారు గొలుసుని లాక్కున్నానని తర్వాత రఘునాథపాలెం కోయచిలక గ్రామాల్లో స్నేహితులతో కలిసి పగటిపూట ఒక ఇంట్లో దొంగతనం చేసి పట్టుబడటంతోఅన్ని కేసులలో పోలీసు వారు పట్టుకొని జైలుకు పంపించడం జరిగిందన్నారు ఇదే క్రమంలో 12 తేదీన ఉదయం 9 గంటల సమయంలో ఖమ్మంలో తన ఆటోలో ప్యాసింజర్స్ ఎక్కించుకొని నాగులవంచ వైపు వెళుతూ మధ్య మధ్యలో ప్యాసింజర్ దింపి నాగల వంచ దగ్గర వెళ్లి అక్కడ రోడ్డు పక్కన ఒక ఇంటికి తాళం వేసి ఉండటానికి గమనించి ఆటోని వారి ఇంటి ముందు చెట్టు కింద ఉంచి ఇంటి వెనక తలుపులు వద్దకు వెళ్లి కాళ్లతో తన్ని తలుపు పగలగొట్టి ఇంట్లో బెడ్ రూమ్ లోకి ప్రవేశించి ఇనుప బీరువా పగలగొట్టి దానిలో ఒక బంగారు వెండి వస్తువులను తీసుకొని ఆటో షీట్ కింద పెట్టి ఖమ్మం వెళ్లి 15వ తేదీన ఆటోలో జగ్గయ్యపేట వెళ్లి అక్కడే బంగారం షాపులో నాగలవంచ లో దొంగలించిన బంగార వెండి వస్తువులను అమ్మి డబ్బులు తీసుకొని వచ్చి ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడాలని బయలుదేరి వస్తుండగా చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్దకు వచ్చేసరికి పోలీసులు వారు వాహనాలు తనిఖీ చేయడం గమనించి ఆటో వెనక తిప్పుకొని పారిపోదామని ప్రయత్నం చేశానని నిందితుడు శేఖర్ ఒప్పుకోవడం జరిగిందన్నారు పారిపోతున్న శేఖరును పోలీసు వారు వెంబడించి పట్టుకొని విచారించగా పోలీసు కి జరిగిందంతా తెలియపర చి దొంగలించింది 4 బంగారు గాజులు నక్లేసు రెండు బంగారు ఉంగరాలు మొత్తం ఒక 60 గ్రాముల అదేవిధంగా వెండి 506 గ్రాములు బరువు ఉన్నాయనీ ఆన్లైన్ బెట్టింగ్ ఉపయోగించిన ఫోను నేరం చేయడానికి ఉపయోగించిన ఆటోను పోలీసు వారు సీజ్ చేశారు ఇట్టి నిందితుడు సేకరణ అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు దీంతో చాకచక్యంగా రెండు రోజుల్లోనే దొంగను పట్టుకొని అరెస్టు చేయటాన్ని మండలంలో పలువురు ప్రముఖులు పోలీస్ సిబ్బందిని అభినందించారు

## ఇసుక ట్రాక్టర్, ఫ్రంట్ లోడర్ ట్రాక్టర్ పట్టివేత,కేసు నమోదు

అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 15:

చింతిర్యాల వద్ద గోదావరి నుంచి ఆదివారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుకను తీసుకు వస్తున్న కొమరం నరసింహ రావు వద్ద నుంచి ఇసుక ట్రాక్టర్ మరియు ఇసుకను లోడ్ చేయుటకు ఉపయోగించిన రామచంద్రపురం కు చెందిన మిట్టకంటి మహేష్ రెడ్డి కి చెందిన ఫ్రంట్ లోడర్ ట్రాక్టర్ సీజ్ చేసి పిడిపిపి యాక్ట్ క్రింద ఇద్దరి పైన మరియు ట్రాక్టర్ యజమాని పైన కేసు నమోదు చేశామని, ఎవరైనా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తోలినట్లయితే వారి ట్రాక్టర్ సీజ్ చేయబడుతుందని, అదేవిధంగా కేసు నమోదు చేయబడుతుందని స్థానిక సీఐ అశోక్ రెడ్డి తెలిపారు.





# ఏకాదశి పర్వదినాన అత్యంత వైభవంగా సాగిన నదీ హారతి

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**-పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**



భద్రాచలం, ప్రభాతవార్త : దివ్య క్షేత్రం ఆవరణంలో భద్రాచలంలో ప్రవహిస్తున్న పుణ్య గోదావరి నదికి శ్రీరామునికి బహు ప్రీతికరమైన ఏకాదశి ఆదివారం నిర్వహించే గోదావరి నదీహారతిని కనులారా వీక్షించే భక్తులకు ఎంతో ప్రతిష్టాత్మకమైనదని భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. ఆదివారం గోదావరి స్నాన ఘట్టాల వద్ద జరుగుతున్న గోదావరి నదీహారతి కార్యక్రమంలో ఆయన పాల్గొని శ్రీ వాగ్దేవి కళా సమితి ఏర్పాటు చేసిన నాదోపాసన కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం నదిహారతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ, రెవెన్యూ, దేవాదాయ శాఖల సిబ్బంది, మరియు స్థానిక పురోహిత సంఘం పురోహితులు సహకరిస్తుండడంతో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతిని చూడడానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తోందనీ ఆయన అన్నారు. ఏకాదశి ఆదివారం జరుగుతున్న ఈ పుణ్య కార్యం గోదావరి నదీ హారతిలో సాంస్కృతిక కార్యక్రమాలు హైదరాబాద్‌కు చెందిన శ్రీ వాగ్దేవి కళా సమితి అధ్యక్షులు నెల్లుట్ల శ్రవణ్ కుమార్‌చే నాదోపాసన డా.సింధూజ బృందం వారిచే కూచిపూడి నృత్యం, ప్రియా సిస్టర్స్, విద్వాన్ షణ్ముఖ ప్రియ, విద్వాన్ హనిప్రియ వారిచే కర్ణాటక సంగీత కచేరి ఐటిసి సారపాక, కళ్యాణి గ్రూప్ (భారత్ పోర్ట్ లిమిటెడ్) పూణే, మరియు స్థానిక అధికారులు సహకారంతో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, నదిహారతి కార్యక్రమాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన భక్తి భావం పెంపొందుతుందని ఆయన అన్నారు. అనంతరం రామవఝుల. రవికుమార్ ఆధ్వర్యంలో పురోహితులు గోదావరి హారతి విశేషాలను, పాల్గున ఏకాదశికి సంబంధించిన విశిష్టతను భక్తులకు తెలిపి, గణపతి పూజ, దీపోత్సవం భక్తులచే వెలిగింప చేసి, భక్తులు స్పృశించిన పూజా ద్రవ్యాలతో, శ్రీరామునికి, గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యములో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారు. శాంతి మంత్ర పఠనం జరిపి గోదావరి హారతి కార్యక్రమాన్ని ముగించి శ్రీరంగం స్వప్న దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారని, పూజా సామాగ్రి రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, భద్రాచలం సర్పంచ్ పునేం రామకృష్ణ దొర, ఈఈ రవీందర్, తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ శర్మ, అశోక్ కుమార్ శర్మ, పవన్ కుమార్ శర్మ, వీరభద్ర శర్మ, రామాచార్యులు, ప్రసాద్ శర్మ, ఫణి కుమార్ శర్మ, కాదంబరి.కృష్ణ శర్మ, తేజ శర్మ, హారతులు సమర్పించగా, స్వచ్ఛంద సంస్థలు, స్థానికులు మరియు, అధిక సంఖ్యలోభక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రముగ్ధులను చేసిన అల్లం రమాదేవి గానం

**-118 కీర్తనలు 10 గంటల పాటు నిర్విరామంగా పాడిన వైనం**

**-తెలంగాణ స్టేట్ రికార్డు సర్టిఫికేట్ కైవసం**

**-అభినందించిన ఎమ్మెల్యే డా.తెల్లం, భద్రాద్రి దేవస్థానం ఈవో**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖల సమన్వయంతో ఆదివారం దేవస్థానం ఆవరణంలోని చిత్రకూట మండపంలో కళాకారుల ప్రతిభ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ తరుణంలో భద్రాచలం పట్టణానికి చెందిన అల్లం రమాదేవి 10 గంటల పాటు నిర్విరామంగా 118 కీర్తనలను ఆలపించారు. ఆమె గానానికి ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. రమాదేవి ఆలపించిన కీర్తనలను వీక్షించిన ప్రేక్షకులు, నిర్వహకులు భ క్తి పారవశ్యంతో పొంగిపోయి పునీతులయ్యారు. గాన ప్రదర్శన ఉదయం 8 గంటలకు మొదలవ్వగా, సాయంత్రం 6 గంటల వరకు సాగింది. రమాదేవి పాడుతున్నంత సేపు కే.సుబ్బారావు, ఆర్.నాగభూషణశర్మలు మృదంగం వాయించగా, వాయోలిన్‌ను పి.దక్షణామూర్తి, రాయిప్రోలు సుబ్రహ్మణ్యం వాయించారు. = పట్టణ ప్రముఖులు తాళ్ళూరి పంచాక్షరయ్య, పాకాల దుర్గాప్రసాద్, సోమరౌతు శ్రీనివాసరావుల సౌజన్యంతో కార్యక్రమం నిర్వహించగా, ఆహ్వానకమిటీగా రమాభక్తిసంగీత కచేరి భద్రాచలం వారు వ్యవహరించారు. గాత్రం పూర్తయిన అనంతరం తెలంగాణ స్టేట్ రికార్డ్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ చింతపట్ల వెంకటాచారి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, భద్రాద్రి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావులు గాయిత్రి అల్లం రమాదేవి, నాగేశ్వరరావు దంపతులను శాలువాతో సత్కరించి అభినందించారు.



# పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ

**-జమాతే ఇస్లామీ హింద్ సేవా కార్యక్రమం**



బూర్గంపహాడ్, ప్రభాతవార్త: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం కుటుంబాలకు సహాయం అందించాలనే ఉద్దేశంతో జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యం లో రంజాన్ తోఫా(కిట్లు పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని యాసీన్ మసీదు వద్దతో పాటు సారపాకలోకి బసప్పక్యాంపు కాలనీలో ఈ కార్యక్రమం నిర్వహించి పేద కుటుంబాలకు రంజాన్ కిట్లు అందజేశారు. ఈసందర్భంగా జమాతే ఇస్లామీ హిండ్ (జేబహెచ్) ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా మెరుగపడినవారు తమ సంపాదనలో 2.6శాతం జకాత్ రూపంలో తీసి నిరుపేదలకు సహాయం చేయడం ఇస్లాం మతంలో ఉన్న ముఖ్యమైన ఆచారమని తెలిపారు. అల్లాహ్ ఆదేశాల ప్రకారం జకాత్ ద్వారా పేదలకు చేయూత అందించడం ప్రతి ముస్లిం బాధ్యత అని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో రంజాన్ మాసంలో పేద కుటుంబాలకు రంజాన్ తోసా అందించే కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరు తమ ఆదాయంలో 2.గ శాతం జకాత్ రూపం లో చెల్లిస్తే సమాజంలో పేదరికాన్ని చాలా వరకు తగ్గించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. పేద కుటుంబాలు కూడా రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఉద్దేశంతో ఈ రంజాన్ కిట్లను అందజేస్తున్నామని తెలిపారు. ఈ రంజాన్తోఫాలో దాదాపు 10రకాల నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమం లో జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు జహీర్ పాషా, అబ్బుల్ సలీం, సైదుద్దీన్, ఇర్షాద్, ఇమ్రాన్, షహబాజ్ పాల్గొన్నారు. అలాగే బూర్గంపహాడ్, సారపాక గ్రామ పెద్దలు షేక్ దస్తగీర్, మహమ్మద్ అబ్దుల్ జబ్బర్, సయ్యద్ ఉమర్ హుస్సేన్, నవాబ్ జాని, వలి భాష, బషరత్, నాగూర్ వలి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్స్‌కు సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల పరిధిలోని గంగోలు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లను గ్రామపంచాయతీ సర్పంచ్ రోజా ఆధ్వర్యంలో సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న వర్కర్లను పంచాయతీ కార్యాలయం వద్ద శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వర్కర్లకు మాస్కులు గ్లౌస్ లను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ రాజు, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని కొత్త దంతనం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వర్కర్లను గ్రామపంచాయతీ సర్పంచ్ సుబ్బారావు కార్యదర్శులు సన్మానించారు.






# భద్రాద్రి దేవస్థానంకు గోటి తలంబ్రాలు అందజేత

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : ఆదివారం పాప విమోచన ఏకాదశి పర్వదినాన భద్రాచల సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ రామదాసు భర్త మండలి చెల్పూర్ వారు అత్యంత భక్తిశ్రద్ధలతో సేంద్రియ పద్ధతిలో పండించి గోటితో ఒలిపించిన రెండు క్వింటాల 10 కేజీల తలంబ్రాలను శ్రీరాముల వారి కళ్యాణంలో వినియోగించుటకు వేద బ్రాహ్మణులచే పూజలు జరిపించి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావుకు అందజేశారు. అదేవిధంగా భద్రాచలంలో జరిగే నిత్య అన్న ప్రసాద వితరణకు భక్తుల నుండి సేకరించిన సుమారు 14 క్వింటాళ్ల బియ్యాన్ని తానీషా భవనంలో అందించారు. ఈ సందర్భంగా దామోదర్‌రావు మాట్లాడుతూ .. రామదాసు భక్తి మండలి వారు ఈ కార్యక్రమం గత పది సంవత్సరాల నుండి ఎంతో భక్తిశ్రద్ధలతో చేస్తున్నారని, ఆనాడు ఆ రామదాసు చూపిన బాటలో నడుస్తూ రామదాసు భక్తి మండలి వారు హిందూ సంప్రదాయాన్ని కాపాడుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ అధికారులు, రామదాసు భక్త మండలి, కోటి గోటి తలంబ్రాలు దీక్ష సభ్యులు సుమారు 400 మంది మహిళ భక్తులు పాల్గొన్నారు.



# రంజాన్ మాసం శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక

**-రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని కౌసర్ మసీదులో ఆదివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లింలతో కలిసి పాల్గొని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఇఫ్తార్ స్వీకరించారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనించారు. అనంతరం ముస్లింలతో సౌహార్దంగా ముచ్చటిస్తూ రంజాన్ మాసం శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. అన్ని మతాల ప్రజలు ఐక్యంగా జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఖాన్, భద్రాచలం నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు ఆరిఫ్, భద్రాచలం మండల అధ్యక్షులు అలీమ్, బాబాజీ, మసీదు కమిటీ అధ్యక్షులు అబ్దుల్లా, సెక్రటరీ అక్బర్, సలీం, మస్తాన్, బాజీ, ఉస్మాన్, అక్తర్, హైదర్, ఆరిఫ్, ఇతర సభ్యులు, స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమ్మల్ల వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి సాంబశివరావు, కొల్లాపూడి వరుణ్, కాపుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కరుకు ప్రసాద్‌కు వరించిన బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలో గోదావరి నది వద్ద బోటు నడుపుతూ అనేకమంది గోదావరిలో దూకేందుకు ప్రయత్నం చేయగా వారిని ప్రాణాలకు తెగించి కాపాడడం, అదేవిధంగా గల్లంతై తుదిశ్వాస విడిచిన వారి మృతదేహాలను గుర్తిస్తూ సమాజ సేవకు తోడ్పడుతున్న కరుకు ప్రసాద్ బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ అవార్డును తిరుపతిలోని బహుజన సాహిత్య అకాడమీ వారి సంస్థ నుంచి అందుకున్నారు. ఈ సందర్భంగా కరుకు ప్రసాద్‌కు భద్రాచలం పట్టణ వాసులు శుభాకాంక్షలు తెలిపారు.



# లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం

**- ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన అధికారులకు సన్మానం**

**బూర్గంపహాడ్,ప్రభాతవార్త:** కోయగూడెం గ్రామపంచాయతీ ఎస్టీ కాలనీలో గత కొంతకాలంగా నెలకొన్న లోవోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ కుంజా కొండమ్మ దృష్టికి తీసుకెళ్లగా ఆమె వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కుంజా కొండమ్మ, ఉప సర్పంచ్ సున్నం కృష్ణవేణి విద్యుత్ శాఖ తిని ఉపేందర్, లైన్మెన్ శ్రీనివాస్, హనుమంత్‌లకు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు



సభ్యులు బొర్రా రమేష్, సోడే సునీత, సున్నం వెంకట లక్షి ్మ, గ్రామ పెద్దలు మడకం రామయ్య, సున్నం పోతయ్య, సున్నం మోహన్ రావు, కొండలరావు, శంకర్, శ్రీను, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గోళ్ల భూపతిరావుకు ఉద్యానరత్న ఉగాది పురస్కారం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ వృక్ష మిత్ర అవార్డ్ గ్రహీత గోళ్ళ భూపతిరావుకు అరుదైన గౌరవం లభించింది. గ్రీన్ భద్రాద్రిలో చేసిన సేవలు మొక్కల పరిరక్షణ నిర్వహణ, సామాజిక కార్యక్రమాలకు గాను ఆదివారం విజయవాడలోని మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వైజాగ్ వారు నిర్వహించిన ఉగాది పురస్కారాల కార్యక్రమంలో డా.గోళ్ళ భూపతిరావుకు ఉద్యానరత్న ఉగాది పురస్కారంను ఆ సంస్థ అధ్యక్షుడు కృష్ణమూర్తి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గోళ్ల భూపతిరావు మాట్లాడుతూ.. పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించడం నాకు ఎంతో తృప్తినిస్తుందని అదేవిధం గా సమాజంలో పేదవారిని ఆదు కోవటం నా బాధ్యత అని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తానని



పర్యావరణ భక్షకుల ఆటలు సాగనివ్వనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వామినాయక్, మురళి, బుజ్జ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో, ఎంపీఓ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 15:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఎంపీడీవో తాళ్ళూరి రవి, ఎంపీఓ తులసీరామ్ ఆధ్వర్యంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచుల అధ్యక్షతన ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా పల్లెల్లో ప్రజా ఆరోగ్యమే ధ్యేయంగా నిరంతరం పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను గౌరవిస్తూ కార్మికులకు ఆయా గ్రామాల్లో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ ఆరోగ్యం మరియు గ్రామ పరిశుభ్రత కోసం వారు చేస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్ లు కొర్సా రమేష్, బోడా దుర్గా భీమారావు, బాదావత్ రాంబాబు, బానోతు మంగులాల్, బానోతు సుమలత, సంఘం లక్షీ ్మ కుమారి, బానోతు



బుల్లి, లకావత్ రెడ్డి, చంద్రబాబు, రామారావు, ధర్మసోత్ పద్మ, జ్యోతి, అరుణ, సింధు, పంచాయతీ కార్యదర్శులు లక్షీ ్మనారాయణ, శైలజ, రవి, హరి, హరిబాబు, ఉప సర్పంచ్ లు ఆళ్ల ప్రవీణ్ కుమార్, తోట రామారావు, సిరంశెట్టి చిన్న సుబ్బారావు, గుమ్మడిదల శ్రీనివాసరావు, నవీన్, సుజాత, బాదావత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ రాష్ట్ర నేత నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 15:**

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో నామా నాగేశ్వరరావు జన్మదిన కేక్‌ను ఆ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం ఎంపీగా, బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా నామా నాగేశ్వరరావు జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. నామా నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని, ప్రజా జీవితంలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు




కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చాపలమడుగు రామ్మూర్తి, నాయకులు దుద్దుకూరి నాగేశ్వరరావు, దుద్దుకూరి కృష్ణ ప్రసాద్, రాయపాటి వెంకటేశ్వర్లు, తాళ్లూరి రామారావు, తాళ్లూరి నవీన్, పురస్తపురం రామకృష్ణ, ఇల్లంగి తిరుపతి, ఇస్రం రవి, మోదుగు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ హాస్టల్లో అలజడి...

**- హాస్టల్లో.. అబ్బాయిలు బస చేసినట్టు ఆరోపణలు..**

**- ఇంటిదారి పడుతున్న విద్యార్థులు**

**- ఆలస్యంగా వెలుగులోనికి....!**

**చంద్రుగొండ ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలోఅర్ధరాత్రి అబ్బాయిలు ప్రవేశించి అమ్మాయిలు పక్కన పడుకుంటున్నట్లు వార్తలు వస్తున్న క్రమంలో గత పది రోజులు క్రితం హాస్టల్లోనికి కొందరు అబ్బాయిలు ప్రవేశించి అమ్మాయిల గదిలో వెళ్లి అమ్మాయిలు ప్రక్కన పడుకుంటున్నట్లు కొందరు అమ్మాయిలు చూసి వారిని గమనించి పారిపోయినట్లు తెలుస్తుంది ఆదివారం పేరెంట్స్ మీటింగ్ కావడంతో తమ పిల్లలను కలుసుకునే అందుకు వచ్చిన తల్లిదండ్రులకు కొందరు ఈ హాస్టల్లో మేము ఉండలేము టిసిలు తీసుకొని మమ్మల్ని తీసుకెళ్లండి హాస్టల్లో అర్ధరాత్రి అయితే అబ్బాయిలు వచ్చి బస చేస్తున్నారు అంటూ తెలపడంతో తల్లిదండ్రులు ఆగ్రానికి గురయ్యారు ఆ నోట ఈ నోట పడటంతో వెలుగులోనికి వచ్చింది ఇప్పటికే పదుల సంఖ్యలో విద్యార్థులను ఇండ్లకు తీసుకెళ్లినట్లు సమాచారం



ఇదే విషయంపై హాస్టల్ వార్డెన్ కవితను వివరణ కోరగా హాస్టల్లో గోడ తక్కువ ఎత్తు ఉండటం వలన గోడదూకి లోనికి ప్రవేశిస్తున్న మాట వాస్తవమే అన్నారు వారిని గుర్తించలేక పోతున్నాము పోలీస్ వారికి చెప్పాం ఎక్కువ సార్లు పెట్రోలింగ్ చేయాలని కోరామని తెలిపారు ఇదే హాస్టల్లో గత మూడు రోజుల క్రితం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ అంకిత్ గుర్తించకపోవడం శోచనీయం....అసలు ఆశ్రమ హాస్టల్లో ఏమి జరుగుతుందో తెలియాలంటే రేపు పూర్తి ఆధారాలతో మీ ముందుకి ప్రభాతవార్త తెస్తుంది.

# గణిత ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు సస్పెన్షన్

**- జిల్లా విద్యాశాఖాధికారిణి ఉత్తర్వులు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (గణితం)గా పనిచేస్తున్న నాగేశ్వరరావుని సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారిణి బి.నాగలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. నాగేశ్వరరావు పై కొత్తగూడెం టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైనట్లు అధికారులు తెలిపారు. కేసు నమోదు అనంతరం ఆయనను ఈనెల 12న పోలీసులు అరెస్ట్ చేసి అదే రోజు జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.ఉద్యోగి 48 గంటలకు పైగా జ్యుడీషియల్ కస్టడీలో ఉండడంతో తెలంగాణ సివిల్ సర్వీసెస్ నియమావళి ప్రకారం ఆయనపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి వెల్లడించారు.ఈ మేరకు బూర్గంపహాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (గణితం)గా పనిచేస్తున్న నాగేశ్వరరావు ని తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.ఈ విషయాన్ని బూర్గంపహాడ్ మండల విద్యాశాఖాధికారి ఎదు సింహ రాజు వెల్లడించారు.

# పంచాయతీ కార్యదర్శి సురేష్ మృతదేహానికి నివాళులర్పించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

**కామేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:**

విద్యుత్ షాక్ తో మృతి చెందిన కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన ఏన్కూరు మండలం తిమ్మారావుపేట పంచాయతీ కార్యదర్శి లకావత్ సురేష్ మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆదివారం పూలమాలవేసి నివాళులర్పించారు.ప్రమాదం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.సురేష్ మృతి తీరని లోటు అని వారి సేవలు మరువలేనివి అని అన్నారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష ్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, షేక్ ఫత్తే మహమ్మద్, మద్దినేని రమేష్ బాబు, గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి భద్రయ్య,సర్పంచ్ బానోత్ కమల దేవయ్య,ఉప సర్పంచ్ తారా శివ,ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, గుగులోత్ చింటూ,చామంతులు విశ్వనాథం, మధ్యాహ్నపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

**కామేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం రామకృష్ణాపురం సర్పంచ్ అజ్మీర ద్వాళి చిన్న దంపతుల కుమార్తె సృజన గణేష్ ల వివాహ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి హాజరయ్యారు.నూతన వధూవరులను ఆదివారం ఆశీర్వదించారు.ఘనంగా జరిగిన ఈ వివాహ విందు కార్యక్రమంలోమండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష ్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, షేక్ ఫత్తే మహమ్మద్,గుజ్జర్లపూ డి రాంబాబు,మద్దినేని రమేష్ బాబు, కాంగ్రెస్ నాయకులు అజ్మీర రవి, అజ్మీర భాస్కర్, అజ్మీర రాందాస్, కొర్ర రాములు,భూక్య సీతారాములు, సూదనపు కోటయ్య, అజ్మీర శివ,గండు సాగర్,ఏనూ టి శ్రీను, తోటకూరి భద్రయ్య, మధ్యాహ్నా పు రమేష్, చామంతుల విశ్వనాథం, చిగురు ప్రభాకర్, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము, భూక్య శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పంచాయతీ కార్యదర్శి మృతి

**కారేపల్లి: మార్చి 15 ప్రభాతవార్త**



విద్యుత్ షాకుకు గురై పంచాయితీ కార్యదర్శి మృతి చెందిన ఘటన సింగరేణి మండలం మంగళ తండా లో ఆదివారం చోటుచేసుకుంది. కామేపల్లి మండలం గోవింద్రాలకు చెందిన లాకావత్ సురేష్(32) ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్నాడు. సురేష్ అత్తగారి ఇల్లు సింగరేణి మండలం మంగళితండాలో ఉంటూ తిమ్మారావుపేట లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆదివారం ఇంటి మరమ్మతుల నిర్వహిస్తుండగా ఇంటిలో ఉన్న విద్యుత్ ఇన్వర్టర్ వేరే గదిలోనికి తరలించే క్రమంలో విద్యుద్ఘాతానికి గురై పడిపోయాడు. అతనిని ఇల్లందు ఆసుపత్రి కి తరలిస్తుండగా ఇప్పటికే మృతి చెందాడు. మృతునికి భార్య ఖాజారాణి, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

కొత్తగూడెం టౌన్, మార్చి 15 ప్రభాతవార్త: మాతృగర్భంలో పిండంగా ఉన్ననాటి నుండి మరణానంతరం మట్టిలో కలిసి పోయేంతవరకూ అందరూ వినియోగదారులేనని, తాము చెల్లించే ప్రతి పైసాకు నాణ్యమైన వస్తువుల్ని , నమ్మకమైన సేవల్ని పొందే హక్కు ప్రతీ వినియోగదారుడికి ఉందనీ తెలంగాణ వినియోగదారుల , సమాచార హక్కుల చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమాచార హక్కు చట్టం కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు జులూరి రఘుమా చారి పేర్కొన్నారు. స్థానిక గణేష్ టెంపుల్ ఏరియాలో జరిగిన సంఘం నాయకుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా వినియోగదారుల కష్టనష్టాలను అర్థం చేసుకుని వినియోగదారులకు కూడా హక్కులు ఉండాలనీ కోరుకున్న వ్యక్తి అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్. ఎఫ్. కెన్నెడీ అంటూ , 15 మార్చి 1962 లో అమెరికా పార్లమెంట్ లో వినియోగదారుల కోసం చట్టాలు చేసిన వ్యక్తి జాన్. ఎఫ్. కెన్నెడీ అని అన్నారు. దాన్ని పురస్కరించుకొని ప్రతీ సంవత్సరం మార్చి 15 న ప్రపంచ వినియోగదారుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతోందని తెలిపారు. వినియోదారులు ఒకవేళ మోసానికి గురవుతే కృంగి పోకుండా జిల్లా వినియోగదారుల కమీషన్ , రాష్ట్ర జాతీయ కమీషన్ల ను సంప్రదించి అతి తక్కువ ఖర్చుతో తగిన న్యాయాన్ని, నష్ట పరిహారాన్ని పొందవచ్చని సూచించారు. రెవెన్యూ , మున్సిపల్ , సివిల్ సప్లై , ఫుడ్ అండ్ డ్రగ్ , తూనికలు కొలతల అధికారులు అందరూ తప్పని సరిగా వినియోగదారుల హక్కులను పరిరక్షి ంచడంలో భాగస్వాములు కావాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో ఫోరం నాయకులు కోడూరి నాగేశ్వరరావు , చిట్టిమళ్ళ చంద్రశేఖర చారి, నోముల రవి, కాసర్ల గోవిందా చారి , అన్నెబోయిన ఎల్లయ్య , సిలివేరు గోవిందు తదితరులు పాల్గొన్నారు.







## బుసలు కొట్టే నాగు పామును పట్టుకున్న ప్రాణధార...

కొత్తగూడెం టౌన్, మార్చి 15 ప్రభాతవార్త:



శనివారం అర్థరాత్రి సుమారు 12 గంటల కు ములకలపల్లి మండలం పూసుగూడెం ఒడ్డు రామవరం గ్రామంలో గూగులోత్ జగదీష్ అనే వ్యక్తి ఇంట్లోకి ఆరున్నర అడుగుల నాగుపాము చేరి బుసలు కొడుతూ భయభ్రాంతులకు గురి చేసింది. వారు వెంటనే కొత్తగూడెం కు చెందిన ప్రాణధార ట్రస్ట్ అధ్యక్షుడు సంతోష్ కు సమాచారం ఇవ్వగా వారిని అప్రమత్తం చేసి ధైర్యం చెప్పి సంతోష్ తో పాటు ట్రస్ట్ సభ్యులు శ్రీకాంత్(చోటు), తుమ్మ శ్రీకాంత్ వెళ్ళి సుమారు రెండు గంటల పాటు శ్రమించి కర్రల్లో దూరిన పామును చాకచక్యంగా సురక్షి తం గా పట్టి బంధించి గ్రామస్తుల సందేహాలకు అవగాహన కల్పించారు. అనంతరం అర్ధ రాత్రి అయినా కొత్తగూడెం నుంచి ఇంత దూరం లెక్క చేయకుండా వచ్చి ఆదుకున్నందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## గోనెల విజయ లక్ష్మికి నివాళులర్పించిన కొత్వాల

పాల్వంచ టౌన్, మార్చి 15 ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గోనెల విజయ లక్ష్మి మ్మ ఇటీవల మరణించారు. టేకులపల్లి మండల పరిధిలోని ముత్యాలంపాడులో ఆదివారం జరిగిన విజయలక్ష్మి మ్మ దశదిన కర్మల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతి పట్ల సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతంశెట్టి విజయ్, చిన్న పండు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## పలు ఆలయాల్లో కొత్వాల పూజలు...

పాల్వంచ టౌన్, మార్చి 15 ప్రభాతవార్త: శ్రీనివాస గిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం(గుట్ట) పై జరుగుతున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాల సందర్భంగా ఆదివారం జరిగిన శ్రీవారి కళ్యాణానికి పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి చీరె సారె, పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ, తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయం పూజారి బృందావనం నరసింహామూర్తి ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కాల్వ భాస్కర్ రావు, కనగాల రాంబాబు, బేతంశెట్టి వెంకట్, బట్టు మంజుల, రామారావు, చారి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





### - శ్రీనివాస గిరి గుట్ట కింద కొత్వాల పూజలు

శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా శ్రీనివాస గిరి( గుట్ట) క్రింద పాదాల మండపం వద్ద జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జమ్ముల సీతారాం రెడ్డి శాలువతో కొత్వాలను సన్మానించారు. అనంతరం జరిగిన అన్నదానం కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు.

## ధైర్యంగా ఉండండి...

### - మీకు అండగా మేమున్నాం...

### - రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



కొత్తగూడెం టౌన్, మార్చి 15 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమకారుడు హుస్సేన్ వాళ్ళ తమ్ముడు అన్వర్ అనారోగ్యంతో బాధపడుతుంటే అతనిని పరామర్శించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పరామర్శించి వారికి అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని హాస్పటల్లో ట్రీట్మెంట్ కొరకు నిమ్స్ డైరెక్టర్ తో మాట్లాడటం జరిగింది. సర్జరీకి సహాయం చేస్తామన్నారు. పరామర్శించిన వారిలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మ్మ,కాపుకృష్ణ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కార్పొరేటర్ సాగర్, పూర్ణ,, పెన్నాజ్, రాసపల్లి శ్రీను, సుందర్ పాషి,వాసుకి, మధు, అశోక్, కన్ని, శ్రీకాంత్,జనిత్, షణ్ముక్, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.



## "టి.ఎన్.ఆర్" ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కిట్లు పంపిణీ

కొత్తగూడెం టౌన్, మార్చి 15 ప్రభాతవార్త: "టిఎన్ఆర్" ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 13, 25, 26, 54, 55, 57, 59, 60 డివిజన్లలో సుమారు 500 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ముస్లిం మైనార్టీ కుటుంబాలకు బియ్యం, సేమియా, పాలు, చక్కెర నూనె తదితర 14 రకాల గృహ



గృహోపకర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో "టి.ఎన్.ఆర్" ట్రస్ట్ ఆర్గనైజర్స్ సీనియర్ సభ్యులు నరాటి ప్రసాద్, తాండ్ర నాగబాబు, రావి రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు తెలుగు శాంత, దుంపల రాజేష్, కనుకుంట్ల శ్రీనివాస్, జయంతి మసూద్, హరిహరన్ యాదవ్, బీమా శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

### - కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్

కొత్తగూడెం టౌన్, మార్చి 15 ప్రభాతవార్త: ఆధ్యాత్మిక చింతన, కఠిన ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో కూడిన జీవనశైలికి రంజాన్ మాసం వేదికని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, రాష్ట్రం మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రామవరం 14 నెంబర్ మదీనా మసీదు నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమం లో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ... ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఆ




అల్లాహ్ ఆశీస్సులతో ఫలించి, జీవితంలో శాంతి శ్రేయస్సు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు ఉస్మాన్, కార్యదర్శి అంకుష్, ఉపాధ్యక్షులు మొహమ్మద్, యూత్ నాయకులు కౌసర్, జానీ, యాకుబ్ పాషా, గౌస్, సాజిద్, గోరె, అన్మోల్, సర్వర్, మొహమ్మద్ అలీ మస్తాన్, అల్తాఫ్, మక్బుల్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అన్మాండ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- ఎమ్మెల్యే కునంనేనికి వినతి పత్రం**



**బోనకల్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోనీ సిపిఐ మండల కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు అన్మాండ్ కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందించారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ శాఖలో రెండు డిస్కంలో ఉన్నవి ఎస్పీడీసీఎల్ అన్మాండ్ కార్మికులను ఆర్టిజెన్స్ గా గుర్తించారు అదే రాష్ట్రంలో గల ఎన్పీడీసీఎల్ లో పనిచేస్తున్న అన్మాండ్ కార్మికులు ఆర్టిజన్స్ గా గుర్తించకుండా అన్మాండ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారు కావున టిజి ఎన్పీడీసీఎల్ పనిచేస్తున్న అన్మాండ్ కార్మికులు కూడా ఆర్టిజన్స్ చెయ్యమని, వీడిఏ ఏరియర్స్ ఇప్పించమని పలు సమస్యల పై వివరించడం జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు మాట్లాడుతూ అన్మాండ్ కార్మికుల సమస్యలు గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాను. మీ సమస్యలు అన్నీ త్వరలోనే పరిష్కరించేలాగా ప్రభుత్వంతో మాట్లాడుతానని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ అన్మాండ్ కార్మికులు తగరం రమేష్, వూట్ల నవీన్, పోతురాజు తిరుపతి రావు, నంద్రు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వంటగ్యాస్ కొరత వలన దేశ ప్రజలకు ఇబ్బందులు..

**- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం వల్లే వంట గ్యాస్ ధరల పెంపు..**

**- సిపిఎం రాజకీయ విద్యా విభాగం కన్వీనర్ బండారు రమేష్**



**బోనకల్, ప్రభాతవార్త:** అమెరికా యుద్ధ కాంక్ష వల్లే భారతదేశంలో వంట గ్యాస్ కొరత ఏర్పడిందని, దీని ఫలితంగా దేశ ప్రజలందరూ వంటగ్యాస్ కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం రాజకీయ విద్యా విభాగం జిల్లా కన్వీనర్ బండారు రమేష్ సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ అన్నారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం బస్టాండు సెంటర్లో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా గంటపాటు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. తొలుత స్థానిక సిపిఎం కార్యాలయం నుంచి ప్రదర్శనగా బోసు బొమ్మ సెంటర్ మీదుగా స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ కు చేరుకున్నారు. అక్కడే గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా ఆదిపత్యం కోసం చేస్తున్న యుద్ధము వలన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్యాస్ దారులను పెంచటాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు పూర్తిగా లొంగిపోయి బానిసగా మారిపోయాడని ఘాటుగా విమర్శించారు. మనం ఏ దేశంతో ఎటువంటి ఒప్పందం చేసుకోవాలో ఏది దిగుమతి చేసుకోవాలో నిర్ణయించడానికి అమెరికా ఎవరని వారు ప్రశ్నించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పినట్లుగా నరేంద్ర మోడీ గుడ్డిగా తల ఊపుతూ దేశ ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాడని విమర్శించారు. ప్రధానమంత్రికి ముందుచూపు, ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇష్టానుసారంగా గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపారని విమర్శించారు. ఓ దేశ ప్రధాని స్వతంత్ర నిర్ణయాలు తీసుకోలేని శక్తిహీనుడిగా నరేంద్ర మోడీ తయారయ్యాడని విమర్శించారు. మనం ఏం చేయాలో మనం ఏ నిర్ణయాలు చేయాలో అమెరికా అధ్యక్షుడు చెప్పటం నరేంద్ర మోడీ తల ఊపటం మన దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టడమే అన్నారు. అమెరికా సాగిస్తున్న యుద్ధము వలన అంతర్జాతీయంగా తలెత్తిన అస్థిర పరిస్థితులు, ఫలితంగా చమురు, గ్యాస్ సరఫరాకు ఆటంకాలు కలిగిన నేపథ్యంలో దేశ ప్రయోజనాలను పరిక్షి ంచగలిగేలా దేశంలో తగినన్ని గ్యాస్ నిల్వలు ఉండేలా చూసుకోవటంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జొన్నలగడ్డ సునీత, పిల్లలమర్రి ఝాన్సీ రాణి, దొండపాటి సత్యనారాయణ, కొంగర గోపి, గండు సైదులు, బొప్పాల రమేష్, తెల్లాకుల శ్రీనివాసరావు, బోయినపల్లి వీరబాబు, ఉప్పర శ్రీను, గుగులోత్ నరేష్, కూచిపూడి మురళీకృష్ణ, బిల్లా విశ్వనాథం, కోట కాటయ్య, ఏసుపోగు బాబు, పిక్కెల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే ఉద్యమ కేంద్రాలే కమ్యూనిస్టు కార్యాలయాలు

– ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**బోనకల్, ప్రభాతవార్త :** కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు కేవలం పరిపాలనా కేంద్రాలు కావని, అవి ప్రజల సమస్యలపై పోరాడే ఉద్యమ కేంద్రాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. మండల మండల కేంద్రంలో అమరజీవి తూము ప్రకాష్ రావు భవన్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. పారుపల్లి తులిసమ్మ రూమ్ ను జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రారంభించారు. సిపిఐ సీనియర్ నాయకులు రావెళ్ల జానకిరామయ్య హాల్ ను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత రావు ప్రారంభించారు. కార్యాలయ ప్రాంగణంలో పార్టీ పతాకాన్ని రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మోలానా ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ కమ్యూనిస్టుల వందేళ్ల చరిత్రలో కార్యాలయాలు అణచివేతకు వ్యతిరేకంగా, పేదల పక్షాన జరిగిన నిరంతర పోరాటాలకు వేదికలుగా నిలిచాయని, వామపక్షాల ఐక్య ఉద్యమాలు సామాజిక సమానత్వం కోసం అవసరమని ఆయన పేర్కొన్నారు. తూము ప్రకాష్ రావు దళితుల అభ్యున్నత కోసం అహర్నిశలు కృషిచేసారని, చివరికి తన ప్రాణాన్ని సైతం విడిచారన్నారు. ఆయన స్ఫూర్తితో కార్యాలయం నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుభాగం హేమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చెర్మన్ యం.డి. మోలాన, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిజమ్ముల జితేందర్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగ ప్రసాదరావు, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బత్తినేని ప్రకాష్, బత్తినేని రాకేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, ఏపూరి రవీంద్రబాబు, పోటు కళావతి, బెజవాడ రవి బాబు, పావులూరి మల్లికార్జునరావు, ఏనుగు గాంధీ, ఐ జె యు జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, తాటి వెంకటేశ్వర రావు, సిపిఐ సీనియర్ నాయకులు పారుపల్లి రాఘవులు, జాగర్లమూడి రంజిత్ కుమార్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, సీపీఐ మండల కార్యదర్శి కిలారి సురేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులుగాలి దుర్గారావు , బి అర్ ఎస్ జిల్లా నాయకులుబానోత్ కొండ, టిడిపి మండల అధక్ష ్యల్యురావుట్ల సత్యనారాయణ, సీపీఐ జిల్లా సమితి సభ్యులుతూము రోషన్ కుమార్, సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు బత్తినేని నీరజ, పోటు సాకేత్, కొంగర రామారావు, సర్పంచ్, బోనకల్ బానోత్ జ్యోతి, సహాయ బుర్రి నాగేశ్వరావు, సిపిఐ మండల కార్యవర్గ ఆ కె న పవన్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 15:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం మొండికుంట గ్రామపంచాయతీలో సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులలో నిరంతరాయంగా శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పారిశుద్ధ్య పనులు చేసేటప్పుడు ఉపయోగించే గ్లౌజులు, సబ్బులు, కొబ్బరి నూనె వంటి వస్తువులతో కూడిన పీపీఈ కిట్లు అందజేశారు. గ్రామ పంచాయతీలోని పారిశుద్ధ్య పనులలో తమ వంతు కృషి చేసిన కార్మికులను అభినందించారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో ఇలాగే సహకరిస్తూ గ్రామపంచాయతీని ప్రగతి పథంలో నడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చలమల్ల శివకుమార్ ,పంచాయతీ కార్యదర్శి సంధ్య తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కాన్సీరామ్ 92వ జయంతి వేడుకలు..

చింతకాని ప్రభాతవార్త మార్చి 15:



మండల పరిధిలోని తిర్లాపురం గ్రామంలో స్వేరో మధిర నియోజకవర్గ అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ స్వేరో అధ్యక్షతన గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో మాన్య శ్రీ కాన్సీరాం 92వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్సీరాం చిత్రపటానికి సర్పంచ్ చేపలమడుగు వీరబాబు ఉప సర్పంచ్ గోగుల నాగమణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ మాన్య శ్రీ కాన్సీరాం 1934న పంజాబ్ రాష్ట్రంలో జన్మించారని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని దేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ పై తిరుగుతూ వ్యాప్తి చేశారన్నారు. అలాగే పూలే, సాహూ, మహరాజ్, నారాయణ గురు, పెరియార్ మహనీయుల ఆలోచన విధానాన్ని తెలియజేస్తూ బహుజనులకు రాజ్యాధికారం రావాలని ఏప్రిల్ 14/1984న బహుజన్ సమాజ్ పార్టీ ఏర్పాటు చేసి బెహన్ కుమారి మాయవతిని భారతదేశంలో పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి 1994 లో ముఖ్యమంత్రిని చేసి బహుజనులకు రాజ్యాధికారం ఇచ్చిన మహోన్నతమైన వ్యక్తి కాన్సీరాం అని కొనియాడారు. 1991లో భారతదేశంలో బీసీలకు మండల కమీషన్ పై పోరాటం చేసి బీసీలకు రిజర్వేషన్లు అందించిన మహా దర్శనీయకుడు కాన్సీరాం అన్నారు ఈ కార్యక్రమంలో బోనకల్ మండల స్వేరో కమిటీ సభ్యులు మాగి ముఖేష్ స్వేరో, చింతకాని మండల స్వేరో కమిటీ సభ్యులు, కోప్పూరి నవీన్ స్వేరో, మాతంగి రాజేష్ స్వేరో, కొలికపోగు రాజేష్ స్వేరో, తిర్లాపురం 6వ వార్డ్ మెంబర్ ఐతం విజయ, చేపలమడుగు దీపిక, అంజమ్మ, ధనమ్మ, నవీన్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్, భార్గవ్ ముదిరాజ్, లక్ష్మీ ్మనారాయణ ముదిరాజ్, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల గౌరవానికి ఆటంకం కలిగించవద్దు

**- సర్పంచ్ బానోత్ సదర్ లాల్**

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 15:



అశ్వాపురం గ్రామ పంచాయతీ నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా సర్పంచ్ బానోత్ సదర్ లాల్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యవంత మైన వాతావరణంలో ప్రజలు జీవించేందుకు వారు చేస్తున్న కృషి అభినందనీయం అని, వారి గౌరవానికి భంగం కలిగించేరా ఎటువంటి చర్యలు గ్రామ ప్రజలు ఎంచుకోవద్దని అన్నారు. గ్రామపంచాయతీ గ్రామ ప్రజల అభ్యున్నతికై వారి సేవలు అమూల్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుఖ్యారీ ప్రకాష్ పంచాయతీ కార్యదర్శి కందిమళ్ల శ్రీకాంత్, వార్డు సభ్యులు వేములపల్లి హంసిత, ధనలక్షి ్మ, అనుపమ, కౌసల్యా, డి టి బాలకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రికి స్వాగతం పలికిన కలెక్టర్ అంకిత్...

కొత్తగూడెం, మార్చి 15 ప్రభాతవార్త: ఆదివారం పాల్వంచలోని శ్రీనివాస్ గిరి, శ్రీనివాస్ కాలనీ గుట్టపై వేంచేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను జిల్లా కలెక్టర్ అంకిత్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.








చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, మార్చి 15 ప్రభాతవార్త: ఈనెల 16న సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.




## జనగణనను సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, మార్చి 15 ప్రభాతవార్త:



భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న జనాభా గణన-2027 కార్యక్రమాన్ని జిల్లాలో ఎటువంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణనలో భాగంగా మొదటి దశ అయిన గృహాల జాబితా మరియు గృహ వసతుల గణనపై జిల్లా ఛార్జ్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి ఆదివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మార్చి 15, 16, 17 తేదీలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో అధికారులు జనగణన డేటా సేకరణ విధానంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లాలో జనాభా గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. జనగణన ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహిస్తూ డేటా సేకరణ సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జనగణన ప్రక్రియను పారదర్శకంగా, లోపరహితంగా పూర్తి చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శిక్షణ కార్యక్రమంలో జనగణనపై డిజిటల్ విధానంలో అవగాహన కల్పించేందుకు జనగణన విభాగం అధికారులు, ట్రైనర్లు సాఫ్ట్‌వేర్ ద్వారా వివరాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. జనగణన ద్వారా సేకరించే గణాంకాలు గ్రామ, పట్టణ, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు పునాది వంటివని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల కల్పనకు, అలాగే సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అత్యంత అవసరమని తెలిపారు. ఈసారి జనాభా లెక్కలు పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా సేకరించబడతాయని తెలిపారు. పౌరులు తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం కూడా కల్పించనున్నట్లు చెప్పారు. మొదటి దశలో ఇళ్ల జాబితా సేకరణ, రెండో దశలో జనాభా వివరాల సేకరణ జరుగుతాయని వివరించారు. ప్రతి ఎన్యూమరేటర్ తనకు కేటాయించిన లాగిన్ వివరాలతో యాప్‌ను సక్రమంగా వినియోగించడం, డేటా ఎంట్రీ చేయడం, సర్వర్‌కు లింక్ చేయడం వంటి అంశాల్లో నైపుణ్యం సాధించాలని కలెక్టర్ సూచించారు. వయస్సు, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఖచ్చితమైన సమాచారం మాత్రమే నమోదు చేయాలని అన్నారు. గృహ నిర్మాణం, నీటి వనరు, మరుగుదొడ్డి, విద్యుత్, వంట ఇంధనం, ఇంటర్నెట్ సౌకర్యం వంటి 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, జెడ్పిసిఈఓ నాగలక్ష్మి , కొత్తగూడెం ఆర్డీవో మధు, ఉదయ భాస్కర్ గణాంక అధికారి,ఈడియం సైదేశ్వర రావు, మాస్టర్ ట్రైనర్లు,తాసిల్దార్లు ఎంపీడీవోలు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 3 వేల పేద కుటుంబాలకు రంజాన్ తోఫాలు...

**- పంపిణీ చేసిన టీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరావు**

**- పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**

పాల్వంచ టౌన్, మార్చి 15 ప్రభాతవార్త: తాండ్ర నారాయణ రావు (టిఎన్ఆర్) ట్రస్ట్ పాల్వంచ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరావు, మహ్మద్ కాజిం అలీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ సందర్భంగా "పేద ముస్లిం కుటుంబాలకు 14 రకాల నిత్యావసర ఆహార పదార్థాలు తో కూడిన రంజాన్ తోపా పంపిణీ చెయ్యటం అభినందనీయం అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబిర్ పాషా అన్నారు. పాత పాల్వంచ లో రంజాన్ తోపా పంపిణీ కార్యక్రమం లో పాషా మాట్లాడుతూ... "కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గం లో సుమారు 3 వేల పేద ముస్లిం కుటుంబాలకి 25 లక్షల రూపాయల విలువైన తోపా పంపిణీ చేస్తున్నారు.గత 5 ఏళ్లుగా రంజాన్ మాసం లో ఉపవాస దీక్ష చేస్తున్న పేద ముస్లిం కుటుంబాలకు పండుగ పూట మంచి ఆహారం అందించాలి అనే సంకల్పంతో బియ్యం. బిర్యానీ రైస్, గోధుమ పిండి, మంచి నూనె, సేమ్యా, పంచ ధార, జీడిపప్పు,కిస్ మిస్, ఎండు కొబ్బరి, ఖర్జూరం, పాలు, నెయ్యి, బిర్యానీ మసాలా, తదితర కిట్ ను అందిస్తున్నట్లు సబీర్ పాషా తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర సమితి సభ్యులు ట్రస్ట్ కార్యదర్శి నరాటి ప్రసాద్, సలహా దారులు తాండ్ర లక్ష్మణ్ రావు, ఇనుగంటి రాము. తాండ్ర నాగబాబు, ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు నయూమ్ ఖురేషి, కార్పరేటర్ జి వెంకటేశ్వర్లు. రావి రాంబాబు, జయంతి, మసూద్, బీమా శ్రీవల్లి శ్రీధర్, కనుకుంట శ్రీను, తలుగు శాంత, హరి హరన్, కొట్టే వెంకటేశ్వర్లు, పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పరేషన్ లో 60 డివిజన్ లో, లక్ష్మి దేవిపల్లి, చుంచుపల్లి, పాల్వంచ, ములకలపల్లి ఏరియాలో పేద ముస్లిం లకు స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో తోపా కిట్స్ పంపిణీ చేస్తున్నాం అని తెలియచేశారు, పేద వారికి కష్టం ఉన్న ప్రతి సందర్భాల్లో ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వర రావు అండగా భరోషాగా ఉంటూ బరోసా ఇస్తున్నారు అని ట్రస్ట్ కార్యదర్శి నరాటి ప్రసాద్ తెలియ చేశారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శాస్త్ర చికిత్స చేయడం అభినందనీయం...

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

పాల్వంచ టౌన్, మార్చి 15 ప్రభాతవార్త:



పేదవర్గాల ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరు అభినందించి మరింతగా ప్రోత్సహించాల్సి ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో కార్పొరేట్ ఆసుపత్రిలో లక్షల రూపాయల ఖర్చుతో చేయాల్సిన మోకాలు కీళ్ల మార్పిడి శాస్త్ర చికిత్స చేసి అబ్బుర పర్చారు. పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో చోటుచేసుకున్న శాస్త్ర చికిత్స పై ఆదివారం స్థానిక శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. శాస్త్ర చికిత్స చేసిన వైద్యులు వైద్య బృందాన్ని, నిత్యం ఆసుపత్రిని పర్యవేక్షిస్తూ పేదలకు వైద్యం అందించడానికి, ఆసుపత్రి అభివృద్ధికి పాటుపడుతున్న డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు ఆసుపత్రి సూపరెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ఎంఒ డాక్టర్ సోమరాజుదొర లను ఆయన అభినందించారు. తన నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఆనందంగా ఉందని, ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేని పరిస్థితిలో పాల్వంచలో జరిగిన కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స సామాన్య, పేద వర్గాల చూపు ప్రభుత్వ ఆస్పత్రులవైపు మళ్లించేందుకు దోహదపడుతుందని కూనంనేని పేర్కొన్నారు.

## వృద్ధులకు, వితంతువులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలి

**- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్**

కొత్తగూడెం టౌన్, మార్చి 15 ప్రభాతవార్త: రాష్ట్రంలోని అర్హులైన వృద్ధులకు, వితంతువులకు ప్రజా ప్రభుత్వం వెంటనే పెన్షన్లు మంజూరు చేసి ఆదుకోవాలని సేవాలా సేనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లాలో వేలాది మంది వృద్ధులు, వితంతువులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారని, వారి దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ఆమోదించాలని కోరారు. పెన్షన్ అందక అనేక మంది నిరుపేద వృద్ధులు మందులకు, కనీస అవసరాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న పాలకులు క్షేత్రస్థాయిలో పేదల కష్టాలను పట్టించుకోవాలని సూచించారు. వయస్సు నిండిన ప్రతి వృద్ధుడికి మరియు భర్తను కోల్పోయిన ప్రతి వితంతువుకు ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో అవగాహన లేక చాలామంది పెన్షన్లకు దూరమవుతున్నారని, అధికారులే ప్రత్యేక క్యాంపులు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించి త్వరలోనే కొత్త పెన్షన్ల పంపిణీ చేపట్టకపోతే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సురేష్ నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరుపుల లాలు నాయక్ పాల్గొన్నారు.



# లైఫ్ లైన్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం : డాక్టర్ కూరపాటి ప్రదీప్





**ఖమ్మం టౌన్ మార్చి 15, ప్రభాతవార్త:**
లైఫ్ లైన్ ఫౌండేషన్ నిరుపేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమనిప్రముఖ పిల్లల వైద్యులు, అభయ హాస్పిటల్ సీఈవో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. ఆదివారం ఎన్.ఎస్. టీ రోడ్డు లో గల అంజుమ్ క్లినిక్ ఆవరణలో నిరుపేద ముస్లిం లకు లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేస్తున్న రంజాన్ కిట్ల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని , మాట్లాడారు. తొలుత తన చేతుల మీదుగా నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ లైఫ్ లైన్ పౌండేషన్ ఏర్పాటు చేసి ,ఇటువంటి సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. నిరుపేదలకు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో ఇటువంటి సంస్థల అవసరం ఎంతైనా ఉందని, ఫౌండేషన్ చేసే ప్రతి మంచి పనికి తన వంతు సహాయం ,సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా లైఫ్ లైన్ఫౌండేషన్ సభ్యులు , మిత్రబృందం డాక్టర్ కూరపాటి ప్రదీప్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ . జానీ మియా వారి మిత్ర బృందం షేక్ .ఇమ్రాన్ , డాక్టర్. మొహమ్మద్ అల్తాఫ్ , షేక్. మన్సూర్ అలీ , యం డి. రహీం , మీరాజోదన్ , యం డి. ఆసిఫ్ , ఖదీర్ , సుభాన్ తదితరులు పాల్గొన్నారు.




## ఐఐఎంల్లో సీటు సాధించిన "హార్వెస్ట్" విద్యార్థిని

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 15, ప్రభాతవార్త:**



దేశంలోనే ప్రతిష్టాత్మక ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ బెంగళూరు లో తమ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని వై. ఆశ్రితా సత్యం సీటు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా అండర్ గ్రామ్యంట్2026 పరీక్ష తుది ఫలితాలలో ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. తమ కళాశాలలో 12వ తరగతి చదువు చదువుతున్న ఎం ఈ సి గ్రూఫ్ విద్యార్థిని. వై. ఆశ్రి) తాసత్యం 99.3 పర్సంటైల్ సాధించి ఇంటర్వ్యూలో ఎంపిక అయినట్లు తెలిపారు. సైన్స్ అండ్ ఎకనమిక్స్ విభాగంలో సీటు సాధించడం హర్షనీయం అన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

### - సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వై.విక్రమ్



**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త మార్చి 15 :**
సిపిఐ(ఎం) హవేలి కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ... ముస్లింలు అత్యంత పవిత్రంగా, అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ రంజాన్ అని, అలాంటి రంజాన్ పండుగ మతసామరస్యాన్ని పెంపొందించే విధంగా జరుపుకోవటం ఆనవాయితీ అని, ప్రత్యేకించి ఖమ్మంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ అనే భేదాలు లేకుండా అన్ని పండుగలను ప్రజలందరూ ఐకమత్యంతో జరుపుకుంటారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వైవిక్రం అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రత్యేకించి వామపక్ష పార్టీలు మరియు లౌకిక పార్టీలు బలంగా ఉండటం వల్ల ఈ మతసామరస్యం సాధ్యపడుతుందని, ఇక్కడ మతోన్మాదులకు స్థానం ఉండదని ఆయన అన్నారు. మతం పేరుతో ప్రజలను విభజించి అల్లర్లు సృష్టించే కొద్ది మంది మతోన్మాదులుకి ఇక్కడ స్థానం ఉండదని అన్నారు. ఖమ్మం నగరంలో ఉన్న ఖానాపురం హవేలీ పరిధిలో ఏడో డివిజన్ టేకులపల్లి కేసీఆర్ డబల్ బెడ్రూమ్స్ వద్ద ఉన్న ముస్లిం సోదరీ సోదరీమణులకు సిపిఎం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా సరుకులు పంపిణీ చేయడం శుభపరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఖానాపురం హవేలీ కమిటీ కార్యదర్శి దొంగల తిరుపతిరావును ఆయన అభినందించారు. సిపిఎం పార్టీ ఎల్లప్పుడు పేదల పక్షాన వారి సమస్యలపై పోరాడుతుంద ని అన్నారు. ఈ కార్యక్రమంలో హవేలీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ అంటేనే త్యాగానికి, దానధర్మాలకి పెట్టింది పేరు అని ఆయన కొనియాడారు. ముస్లింలు ఐక మత్యత తో పవిత్రమైన ఈ రంజాన్ పర్వదినాన్ని సుఖసంతోషాలతో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా 200 కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆవాజ్ జిల్లా నాయకులు ఎంఏ జబ్బర్, ఎస్ కే మీరా సాహెబ్, దొంగల తిరుపతిరావు,పిన్నింటి రమ్య, ఎస్కే నాగుల్ మీరా, గాలి వెంకటాద్రి, జట్ల ఆనందరావు, దంతాల నరసింహారావు, గొర్రెముచ్చు నాగేశ్వరరావు, కుర్రి వెంకటస్వామి, తాళ్లపూడి మంగమ్మ, వేదగిరి మురహరి, మాచర్ల గోపాల్, చిలకల వెంకటేశ్వర్లు, ఎస్కే జాఫర్ మియా, పిన్నింటి శ్రీనివాసరావు, చిలకల సునీత, ఎండి మునీర్, ఎండి అన్వర్, ఎండి తాహెర్, ఖలీల్, ఇబ్రహీం, ఎస్.కె నాగుల్ మీరా, ఇంటి మాధవి, ఎస్కే చాందిని, ఎస్కే షాహిన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ గోదామును తనిఖీ చేసిన డిఎస్ఓ చందన్ కుమార్

### - 21 దేశీయ సిలిండర్ల స్వాధీనం

**ఖమ్మం మార్చి 15, ప్రభాత వార్త:**



గ్యాస్ గోదామును జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ తనిఖీ చేశారు. హోటళ్లలో గృహ వినియోగ సిలిండర్ల అక్రమ వినియోగం చేసిన హోటల్లో నిర్వాహకులపై చర్యలు చేపట్టారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, సిబ్బంది కొనిజర్ల వద్ద గల చాణక్య గ్యాస్ ఏజెన్సీ గోదామును తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి డీలర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వినియోగదారులకు రీఫిల్ సిలిండర్లు సీనియారిటీ క్రమంలో మాత్రమే అందజేయాలని, ఎట్టి పరిస్థితులలోనూ నిబంధనలకు విరుద్ధంగా పంపిణీ చేయరాదని హెచ్చరించారు. ఎన్ టి ఆర్ సర్కిల్ పరిధిలోని హోటళ్లు రెస్టారెంట్లపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. దాడుల్లో వ్యాపార అవసరాలకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. అధికారులు మొత్తం 21 దేశీయ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.వ్యాపార అవసరాలకు దేశీయ సిలిండర్లను ఉపయోగించిన నేరానికి 6 హోటల్ యజమానులపై చట్టప్రకారం కేసులు (6ఎ) నమోదు చేశారు. ఇటువంటి నిబంధనల ఉల్లంఘనలను గుర్తించేందుకు మరింత కఠినమైన తనిఖీలు కొనసాగుతాయని హెచ్చరించారు.




# త్రీ టౌన్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



**ఖమ్మం టౌన్,మార్చి 15,ప్రభాతవార్త:**
ముఖ్య అతిథిగా డాక్టర్ తుమ్మల యుగంధర్ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరుల కోసం ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఖమ్మం నగరంలోని నయాబజార్ స్కూలు గ్రౌండ్స్ లో ఆదివారం సాయంత్రం నిర్వహించారు.ఈ ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఉపవాస దీక్ష ద్వారా ఆత్మ నియంత్రణ, సేవా భావం, సహనాన్ని పెంపొందించుకోవాలని సూచించే పుణ్యకాలమని అన్నారు. సమాజంలో మత సామరస్యాన్ని, సోదరభావాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.త్రీ టౌన్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరులతో సౌహార్ద వాతావరణంలో ఇఫ్తార్ విందును నిర్వహించడం తమకు ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అన్ని మతాల ప్రజల ఐక్యతకు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మికత, సోదరభావం నడుమ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునకొల్లు నీరజ,డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు , నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, త్రీ టౌన్ కాంగ్రెస్ పార్టీ లీడర్లు నాళం సతీష్ , మహమ్మద్ ఆశ్రిఫ్, ధనాల రమణ, బాణాల లక్ష్మణ్, బొమ్మ ఉదయ్, కోడుమూరి ఉమేష్, పత్తికొండ శ్రీనివాస్, అల్లే సాయి కిరణ్ , లతీఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రామయ్య కళ్యాణమహోత్సవానికి రండి

### - పొదెం, డా.తెల్లంలకు భద్రాద్రి దేవస్థానం ఆహ్వానం





**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసి పాల్గొనవలసిందిగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య,భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావులను దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు ఆహ్వానించారు. ఆదివారం వారి వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు వేదాశీర్వచనం అందజేయగా.. ఆలయ అధికారులు శాలువాతో సన్మానించి, శ్రీస్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

## ఏకగ్రీవంగా ఉప సర్పంచుల సంఘం కమిటీ

**పినపాక, ప్రభాతవార్త, మార్చి 15:**

మండల ఉపసర్పంచుల సంఘం కమిటీ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాళ్లవాగు వద్ద ఉపసర్పంచ్ లు నిర్వహించిన సమావేశంలో ఎటువంటి ఎన్నిక లేకుండా ఉపసర్పంచుల సంఘం కమిటీని ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు. మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులుగా జానంపేట ఉపసర్పంచ్ దాట్ల రాజేష్‌ను, ఉపాధ్యక్షులుగా తొగ్గూడెం ఉపసర్పంచ్ అచ్చా నవీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కోడం రామ్మోహన్, ట్రెజరర్లుగా నిట్టా శిరీష, ఆరె స్రవంతి ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా ఇ బయ్యారం ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, బోటిగూడెం ఉపసర్పంచ్ కొమరం ధనలక్ష్మి లను ఎన్నుకొన్నారు. నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు దాట్ల రాజేష్ మాట్లాడుతూ ఉపసర్పంచులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఆపదలో ఉన్న పేద ప్రజలకు ఉపసర్పంచుల సంఘం తరఫున సహాయ, సహకారాలు అందించడం సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమావేశంలో ఉపసర్పంచులు ఆకుల సందీప్, రావిల్లా నర్సమ్మ, ఎడ్ల సారమ్మ, జిమ్మిడి వెంకటేశ్వర్లు, బోడ తిరుపతి, బొంపెల్లి కిషోర్, కాల్లా చంటి పాల్గొన్నారు.






## వెన్నెముక ఆపరేషన్ కోసం ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 15:**

వెన్నెముక సమస్యతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన కాపుల సుజాత కార్పొరేట్ ఆసుపత్రిలో ఆపరేషన్ కోసం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సుజాత కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల ఎల్ఓసి అందచేశారు. అశ్వాపురం మండలం అమెర్ద గ్రామానికి చెందిన కాపుల సుజాత అనే మహిళ గత కొంతకాలంగా వెన్నెముక సమస్యతో బాధపడుతున్నది. మెరుగైన చికిత్స నేపథ్యంలో సర్జరీ అవసరమని అందుకు 5 లక్షల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్లు తెలిపగా, రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితిలో ఉన్న బాధితురాలి ఆపరేషన్ కోసం అంత డబ్బులు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న కారణంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లారు. విషయం విషయం తెలుసుకున్న పాయం వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి చికిత్సకయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వం ద్వారా ఇచ్చేందుకు 5 లక్షల రూపాయల ఎల్ఓసి ని వారి కుటుంబసభ్యులకు తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మాలమహానాడు నాయకుడు మేకల భాస్కర్ పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 15:**

మల్లెలమడుగు గ్రామ పంచాయతీ లో ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన కొల్లు ముత్తయ్యకి దశ దిన కర్మలకు 50 కిలోల బియ్యాన్ని, అదేవిధంగా కొద్దిరోజుల నుండి ఉడుగుల తిరుపతమ్మ డయాలసిస్ తో ఆమె కుమారుడు అశోక్ కాలి గాయం కావడంతో వారి ఆర్థిక అవసరాల నేపథ్యంలో ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ పార్టీ శ్రేణుల ద్వారా బాధిత కుటుంబాలకు సహాయాన్ని అందించారు.



## ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి15:**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం మణుగూరు మండలం బొంబాయి కాలనీకి చెందిన కంచె శ్రీనివాస్ రూ. 2,00,000 విలువైన ఎల్వోసీ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి15 :**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం మణుగూరు పట్టణంలోని శేషగిరి నగర్ గ్రామంలో వేమూరి రఘు – శైలజ దంపతుల కుమారులు సుచిత్, సుప్రీత్ పంచకట్టు వేడుకల కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులను అభినందించి, వారి కుటుంబం సుఖశాంతులతో, ఐశ్వర్యంతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, తమ్మిశెట్టి సాంబ, తుపూడి శ్రీను, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సేవారత్న నేషనల్ అవార్డు అందుకున్న ఇట్లూరి మహేష్

### - నిజాయితీకి నిలువుటద్దం ఈ ఆర్టీసీ డ్రైవర్

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 15:** కృషి ఉంటే మనుషులు ఋషులవుతారనే మాటకు, నిజాయితీ కి నిలువుటద్దం ఆర్టీసీ డ్రైవర్ ఇట్లూరి మహేష్. తెలంగాణ ఆర్టీసీ మణుగూరు డిపో ఇట్లూరి మహేష్ కు తిరుపతి పట్టణ వేదికగా తన ప్రతిభకు గుర్తింపుగా సేవారత్న నేషనల్ అవార్డు అందించారు. నిజాయితీ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలమని నిరూపించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు అశ్వాపురం మండ్లల గొల్లగూడెం గ్రామానికి చెందిన ఇట్లూరి మహేష్. ఆయన విధి నిర్వహణలో నిజాయితీకి ప్రాణం పోశారు. దొరికిన సొమ్మును రెండో కంటికి తెలియకుండా దోచేస్తున్న ఈ రోజుల్లో, జీవిత ప్రయాణంలో తను పడ్డ కష్టాలను ఇతరుల కష్టాలగా పోల్చుకుని పరుల సొమ్మును పోగొట్టుకున్న వారికి అందజేసిన గొప్ప నిజాయితీపరుడు సేవకుడు, ఆ సేవనే ఇప్పుడు డ్రైవర్ మహేష్ ను ఉత్తమ సేవారత్న నేషనల్ అవార్డు వైపు నడిపించింది. తెలంగాణ ఆర్టీసీ అధికారుల మన్ననలను అభిమానాన్ని సొంతం చేసుకొని తన మన అనే బేధం చూపకుండా తనదైన శైలిలో విధి నిర్వహణలో అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొంది శభాష్ అనిపించుకొని తిరుపతి లో జరిగిన కార్యక్రమంలో సేవారత్న నేషనల్ అవార్డు అందుకున్న డ్రైవర్ ఇట్లూరి మహేష్ కు మండల ప్రజలుఅభినందనలు వర్షం కురిపిస్తున్నారు.



## రహదారులతోనే గ్రామాల అభివృద్ధి

### – అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు

### – అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నా ఎమ్మెల్యే పాయం

**పినపాక, ప్రభాతవార్త, మార్చి 15:** కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవానికి



సంక్షేమ పథకాలు అందుతయాని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో అయన ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు సీసీ, బీటీ రోడ్ల నిర్మాణాలను స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. జానంపేట నుంచి భూపతిరావుపేట వరకు రహదారి, జానంపేట నుంచి అమరారం వరకు రహదారి, వెంకటేశ్వరపురం నుంచి మల్లారం వరకు రహదారి, మల్లారం నుంచి చినరాజుపేట వరకు రోడ్ నిర్మాణ పనులకు అయన శంకుస్థాపన చేశారు. రోడ్ల నిర్మాణంతో గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రజలకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, గ్రామస్తులకు ఈ రహదారులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అనంతరం జానంపేట ప్రభుత్వ హైస్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి పథకం కింద లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్హులైన పలువురు యువతులకు కళ్యాణ లక్ష్మి ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు. ఈ పథకంతో ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు పెళ్లి ఖర్చులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని లబ్ధిదారులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. రోడ్లు, మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం వలన గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల ఆర్థిక సహాయంతో ఇందిరమ్మ ఇల్లు అందిస్తూ పేదలకు సామాజిక గౌరవంను అందించడం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, జానంపేట సర్పంచ్ పూనం ఉమామహేశ్వరి, ఉప సర్పంచ్ రాజేష్, జానంపేట కార్యదర్శి కాజా హుస్సేన్, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సర్పంచులు, జానంపేట కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ హరీష్, పొనుగోటి చందర్ రావు, ఉప సర్పంచ్ రాజేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, లబ్ధిదారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**– పంచాయతీ కార్మికులకు నిత్యావసర సరుకులు అందించిన ఎమ్మెల్యే**

గ్రామ పంచాయతీ అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్మికుల పాత్ర అభినందనీయం అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. జానంపేట గ్రామపంచాయతీ కార్మికులకు నిత్యావసర సామాగ్రిని అందజేశారు. గ్రామ స్వరాజ్యంలో కీలకపాత్ర పోషిస్తున్న వీరిని గుర్తించి నెల సరిపోను నిత్యావసర వస్తువులు అందజేయడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉమామహేశ్వరి, ఉప సర్పంచ్ రాజేష్, సర్పంచ్ కాజా హుస్సేన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, హరీష్, పంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



# ఇల్లందులో ఇందిరమ్మ వెలుగులు

**- లబ్ధిదారుల గృహప్రవేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**- దశలవారీగా అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే హామీ**

**ఇల్లందు, మార్చి 15, ప్రభాతవార్త:**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతూ లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. ఆదివారం ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 20వ వార్డుకు చెందిన భట్టు రాజకుమారికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యంగా పేదల కోసం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు దశల వారీగా ఇళ్లు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలా మాటలతో కాలం గడిపే ప్రభుత్వం ఇది కాదని, ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మరో మూడు దఫాలుగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, వార్డు కౌన్సిలర్లు యండి జాఫర్, సైదుమియా, చిల్లా విజయ కుమారి, రాధ కమల్ కోరి, రేఖ స్వరూప రవిశంకర్, మెరుగు కార్తీక్, నీరుడు ఉపేంద్ర, ఉల్లింగ విజయలక్ష్మి, నీలపు రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, నాయకులు రవి నాయక్, హబిల్, సయ్యద్, గాజుల సతీష్, హహాబ్, కోటన్న, కలీం, వర్మ, వీరు తదితరులు పాల్గొన్నారు.

# గోనెల విజయలక్ష్మి చిత్రపటానికి నివాళులు

**- దశదిన కర్మలో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు**

**ఇల్లందు అర్బన్, మార్చి 15, ప్రభాతవార్త:**





ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దివంగత గోనెల విజయలక్ష్మి ్మ దశదిన కర్మ ఆదివారం టేకులపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ హాజరై గోనెల విజయలక్ష్మి ్మ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, మాజీ కాంగ్రెస్ నాయకుడు, ప్రస్తుత బీఆర్ఎస్ నాయకుడు భూక్య దలసింగ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మడత వెంకట్ గౌడ్ వారితో మర్యాదపూర్వకంగా కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కొద్దిసేపు చర్చించారు. పార్టీలకు అతీతంగా నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై గోనెల విజయలక్ష్మి ్మకి నివాళులర్పించడం విశేషం. కార్యక్రమంలో మామిడి శివ, అరుణ్, శేషు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపిన్ని వెంకటేశ్వర్లును పరామర్శించిన ఎమ్మెల్యే కూనంనేని

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 15:**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లును జూలూరుపాడులోని ఆయన స్వగృహంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఆదివారం పరామర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే వెంకటేశ్వర్లు, ధైర్యంగా ఉండాలని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లంకి మధు, గుడిమెట్ల సీతయ్య, కంచర్ల రాఘవేంద్రరావు, అనుమల అశోక్, చెరుకుమల్లి రామకృష్ణ, పత్తిపాటి మహేష్, చాంద్ పాషా తదితరులు ఉన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

**- కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 15:** గత అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలతో పాటు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిన దృశ్య రైతుల నుంచి సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంతకాల సేకరణ కార్యక్రమంలో రైతుల అభిప్రాయాన్ని అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రికి పార్టీ సభ్యుల ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఇంతవరకు రబీ రైతులకు భరోసా డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో చమచేయలేదని, వ్యవసాయ కూలీలకు 12,000 రూపాయలు ఇవ్వలేదని, 2 లక్షల పైన అప్పు ఉన్న రైతులకు రుణమాఫీ చేయలేదని, రైతు పంట నష్టపోతే పంటల బీమా పథకాన్ని కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీల్లో సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తుందని, రాష్ట్రంలో రైతులు, పేదలకు అన్యాయం జరుగుతుంటే సిపిఐ పార్టీ ప్రశ్నించడం మానిందని ఆరోపించారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం వల్ల గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, జిల్లా నాయకులు నున్న రమేష్, మండల అధ్యక్షుడు భూక్య రమేష్, తెల్లం నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి సిరిపురపు పుల్లారావు, నిమ్మటూరి రామారావు, సిరిపురపు గోపాలరావు, నర్వనేని కృష్ణ, వందనపు సుబ్బు, రైతులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# పయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

**- డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి**

**ఇల్లందు, మార్చి 15, ప్రభాతవార్త:**



ఇల్లందు డిపో నుంచి హైదరాబాద్‌కు సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులను మరింతగా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ్మ తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడిన ఆమె, ఇల్లందు-హైదరాబాద్ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు సూపర్ లగ్జరీ బస్సులను వినియోగించి ఆర్టీసీ ఆదాయం పెరగడానికి సహకరించాలని కోరారు. ఇల్లందు నుంచి హైదరాబాద్‌కు ఉదయం 6:15, 9:30 గంటలకు, మధ్యాహ్నం 2:00, 3:00, 4:30 గంటలకు, రాత్రి 10:30, 11:30 గంటలకు బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. అదే విధంగా హైదరాబాద్ నుంచి ఇల్లందుకు ఉదయం 7:30, 11:00 గంటలకు, మధ్యాహ్నం 1:50, 2:45 గంటలకు, రాత్రి 10:00 గంటలకు రెండు సర్వీసులు, 11:00 గంటలకు మరో సర్వీసు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

# మాజీ పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు ఘనంగా జన్మదిన వేడుకలు

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలోని ఆదివారం



మద్దుకూరు గ్రామంలో మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా . గ్రామ సర్పంచ్ కొడెం కృష్ణవేణి ఉపసర్పంచ్ బడికల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గుంపెన సొసైటీ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నల్లమోతు వెంకటనారాయణ పాల్గొని భారీ కేకును కట్ చేసి నామా నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు ఎంపీగా ఉన్న సమయంలో మద్దుకూరు గ్రామానికి అధిక నిధులను మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. అలాగే మద్దుకూరు గ్రామానికి చెందిన భక్తులు శ్రీశైలం వెళ్తుండగా ఘాట్ రోడ్డులో ప్రమాదానికి గురైనప్పుడు వెంటనే స్పందించిన నామా నాగేశ్వరరావు అక్కడ ప్రభుత్వంతో మాట్లాడి గ్రామస్తులను మెరుగైన వైద్యం అందించడం జరిగిందన్నారు. అలాగే అక్కడి నుండి ఒ ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసి తమ ఇళ్లకు చేర్చారని గుర్తు చేసుకున్నారు. ప్రజా సంక్షేమమే కాకుండా ప్రజారోగ్యం పట్ల చిత్తశుద్ధితో పనిచేసిన నాయకుడు నామా నాగేశ్వరరావు అని కొనియాడారు. అలాంటి నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.



## తల్లాడ మాజీ ఎంఈఓ మోరంపూడి సత్యనారాయణ మృతి

*తల్లాడ, మార్చి 15, ప్రభాతవార్త*

తల్లాడ మాజీ ఎంఈఓ మోరంపూడి సత్యనారాయణ (70) ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. మండల పరిధిలోని పాత మిట్టపల్లికి చెందిన సత్యనారాయణ తల్లాడ మండలంలోనే ఎక్కువ కాలం ఉపాధ్యాయుడిగా పనిచేయగా దశాబ్దం క్రితం ఎంఈఓగా పనిచేసి, పదవీ విరమణ పొందారు. ఎంతో సౌమ్యుడిగా పేరున్న సత్యనారాయణ గుండెపోటుతో మృతిచెందడంతో ఆయన శిష్యులు, సమకాలికులు ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. సత్యనారాయణకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.



**సర్పంచ్ సంతాపం...**

మోరంపూడి సత్యనారాయణ మరణ వార్త తెలియగానే మిట్టపల్లి సర్పంచ్ పోట్రు స్వప్న, ఉప సర్పంచ్ అంబటిపూడి శ్రీను, మాజీ సర్పంచ్ పోట్రు శరత్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## డాక్టర్ సామినేని రాఘవులు కన్నుమూత నివాళులర్పించిన ఊట్కూరు గ్రామస్తులు

**సేవలు కొనియాడిన ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల నాయకులు, ప్రజలు**

*కామేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామాని కి చెందిన ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ సామినేని రాఘవులు (85) ఆదివారం కన్నుమూశారు.అనారోగ్యంతో బాధపడు తూ చికిత్స పొందుతూ తుది శ్వాసను విడిచారు.ఊట్కూరు లో జన్మించిన డాక్టర్ రాఘవులు ఎంబిబిఎస్ చదివారు.సమాజ సేవకులు, రైతు బాంధవుడు, పేదల డాక్టర్,ఆదర్శభావాలు కలిగిన ఆయన దశాబ్దాల తరబడి రోగులకు విశేష వైద్య సేవలు అందించారు. స్వగ్రామంలో సామాజిక కేంద్రాన్ని నిర్మించిఅనేక సేవా కార్యక్రమాలను నిర్వహించా రు.సామినేని రాఘవులు హస్తవాసీ మంచిదని,అనవసరమైన మందులు రోగులకు సిఫార్సు చేయరని నమ్మకం ఉండటంతో జిల్లాలో ని వివిధ ప్రాంతాల నుండి వైద్యం కోసం ఊట్కూరు,కారేపల్లి కి వచ్చేవారు.డాక్టర్ రాఘవులు కు భార్య, ముగ్గురు కుమార్తెలు,కుమారుడు కలరు.డాక్టర్ రాఘవులు మృతితో ఊటుకూరు గ్రామంలో విషాదం అలుముకుంది.రాఘ వులు మృతదేహానికి





స్థానిక సామాజిక కేంద్రంలో గ్రా మ స్తు లు , మం డ ల వాసులు,రాజకీయ పక్షాల నాయకులు, ప్రజా ప్రతి నిధులు పూల మాలలు వేసి నివాళుల ర్పించారు.వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొనకంచి శంకర్ రావు, ఏపూరి లతా దేవి, షేక్ సలీం,సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి ం ా వ ు , క ో ం గ ు ం రంగారావు,పోలూరి రామచంద్ర య్య,భాగం రంగారావు, జర్పల రామారా వు, భూక్య శ్రీను నాయక్ తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.అనంతరం ప్రజా వైద్యులు డాక్టర్ రాఘవులు కోరిక మేరకు భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు వైద్య కళాశాలకు అప్ప గించారు.ఆదర్శవాది అయిన డాక్టర్ సామినేని రాఘవులు పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సాయం అందిస్తు న్నారు.పేద విద్యార్థులను ప్రోత్సాహించా నికి ఇంటర్, పదోతరగతి లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారం అందించిన దాతృత్వాన్ని చాటే వారు. ఏది ఏమైనా డాక్టర్ రాఘవులు మృతి పట్ల ప్రతి ఒక్కరూ తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి వారి సేవలను కొనియాడటం జరిగింది.

## నారాయణపురం పంచాయతీ సిబ్బందికి సన్మానం

*అశ్వారావుపేట అర్బన్, మార్చి 15 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారాయణపురం గ్రామ పంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల



ప్రత్యేక కార్యచరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. శుభ్రత, పరిశుభ్రతలో తమవంతు పాత్రను పోషించిన పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య, వైస్ సర్పంచ్ ఆకుల శ్రీను, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి సన్మానించారు. సిబ్బందికి ఆరోగ్య విషయంలో హెల్త్ క్యాంప్ పెట్టి చెకప్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నారాయణపురం వార్డు సభ్యులు మడకం ఆంధ్రయ్య( వీర్రాజు, ఏడ్లపల్లి రమేష్, కార్యకర్త కూరెళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ పంచాయితీలో ప్రజాపాలన కార్యక్రమం

*తల్లాడ, మార్చి 15, ప్రభాతవార్త*

ఇంట గెలిచి రచ్చ గెలవాలన్న సామేత మేరకు ఆదివారం 99 రోజుల



ప్రజాపాలన ప్రగతి పాలనలో భాగంగా పంచాయతీ కార్యాలయం ఆవరణలో పిచ్చి చెట్లను శుభ్రం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమం ఆరంభంలో చేయాల్సి ఉండగా ఈ పిచ్చి చెట్లు ఎవరికి కనబడవనే ఆలోచనతో పట్టించుకోకుండా ఆదివారం షెటిల్ క్రీడా మైదానం ప్రక్కన ఉన్న స్థలంలో సిబ్బంది చేత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నందమూరి సుహాసినికి తల్లాడలో స్వాగతం

*తల్లాడ, మార్చి 15, ప్రభాతవార్త*

దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కుమార్తె నందమూరి సుహాసినికి తల్లాడలో టిడిపి నాయకులు స్వాగతం పలికారు. వేంసూరు కార్యక్రమంలో భాగంగా తల్లాడ విచ్చేసిన సుహాసినికి మండల టిడిపి అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొనగా, సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని హరీష్, దూపాటి భద్రరాజు, సరికొండ లక్ష్మీపద్మావతి, రమణమ్మ, మాజీ అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరరావు, దుగ్గినేని వెంకటేశ్వర్లు, నారపోగు ప్రసాద్, కొమ్మినేని రామయ్య, కొమ్మినేని సత్యనారాయణ, మొక్కా సత్యనారాయణ, మొక్కా కృష్ణార్జున్, పెరిక కిట్టు, కస్తూరి రాజు, గుమ్మా హరి, తదితరులు పాల్గొన్నారు.






## కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే జారెకు వినతి

*దమ్మపేట, మార్చి 15 ప్రభాతవార్త:*

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు మండల కమిటీ ఆద్వర్యంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. ఆదివారం మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యేకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల



అర్జున్ మాట్లాడుతూ స్కీం వర్కర్ల దగ్గర నుండి చిన్న చిన్న వేతనాలు తీసుకొని ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే కార్మికులకు ఎవరికి కూడా ఇస్తున్నటువంటి వేతనాలు సక్రమంగా రావటం లేదని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలు, గ్యాస్ ఇంధన ధరలు పెరుగుతున్నప్పటికీ కార్మికుల వేతనాలు మాత్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు సమస్త కార్మికులకు మెరుగైన వేతనాలు అందిస్తామని, ప్రజా పాలన తెస్తామని మాటలు చెప్పి నేటి వరకు ఏ కార్మికుడికి వేతనాలు పెంచలేదని అన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో కార్మికుల గురించి చర్చించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని, వేతనాలు పెంచాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ రఘు, రామకృష్ణ, వివిధ రంగాల కార్మికులు నాగేశ్వరరావు, లక్షి ్మ, శ్రీను, విజయలక్షి ్మ, వెంకటేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ మార్పు పనులు

### !!విద్యుత్ ఎడిఈ వెంకటరత్నం

*అశ్వారావుపేట రూరల్, మార్చి 15 ప్రభాతవార్త:*

మండలంలోని వినాయకపురం సబ్ స్టేషన్ లో గల పవర్ ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ మార్పు పనులు, కొత్తగా నిర్మించిన కావిడిగుండ్ల సబ్ స్టేషన్ కు 17 కి మీ 33 కెవి విద్యుత్‌లైన్ పనులు పూర్తి కాబడ్డాయని విద్యుత్‌శాఖ ఎడిఈ వెంకటరత్నం పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కొత్తగా నిర్మించిన కావిడగుండ్ల సబ్‌స్టేషన్‌కు 17 కిలోమీటర్‌ల లైన్ పనులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యుత్‌శాఖ సూపరింట్‌డెంట్ ఇంజనీర్ మహేందర్ ప్రారంభించారు. ఈ క్రమంలో అధికారులు మాట్లాడుతూ రానున్న ఎండాకాలం దృశ్యా గ్రామాల్లో లో ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా 33/11 కెవి వినాయకపురం సబ్ స్టేషన్ లో గల పవర్ ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ 3.15 ఎంవిఏ నుంచి 5 ఎంవిఏ గా మార్చడం జరిగిందన్నారు. అదే విధంగా కావిడగుండ్ల సబ్‌స్టేషన్ నుండి 33కెవి నూతన విద్యుత్ లైన్ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందనుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఆపరేషన్ పాల్వంచ నందయ్య, డి ఈ కన్స్ట్రక్షన్ వెంకటేశ్వర్లు, ఏడిఈ వెంకటరత్నం, ఎ డి ఈ లు రాంబాబు, మధు, ఏ ఈ లు విజయ్ కృష్ణ, నరసింహారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# కలెక్టర్ సారూ..ఐకేపీలో దోపిడీకి అడ్డే లేదా ...?

**ధాన్యం కొనుగోళ్లలో ట్రక్ సీట్లు గోల్మాల్ వ్యవహారం..**

**లక్షలు మింగిన ఐకేపీ అధికారులు...**

**కన్నెత్తి చూడని ఉన్నతాధికారులు..?**

**రైతన్నల సంతకాలను సైతం ఫోర్జరీ చేసిన దౌర్భాగ్యం..**

**అవినీతి అధికారులను కాపాడే ప్రయత్నంలో ఉన్నతాధికారులు..?**

**లబో దిభోమంటున్న రైతన్నలు .**

*.కొణిజర్ల మార్చి 15 ప్రభాత వార్త :*

ఎండనకా వాననకా రెక్కలు ముక్కలయ్యేలా ఆరుగాలం చెమటోడ్చి కష్టం చేసి పంటలు పండించినా కాలం కలిసొచ్చి అంతో ఇంతో పండినా నేడది దళారీల దోపిడీపాపాలై రైతన్నకి దోసెడు బువ్వ దొరకని దుస్థితి దాపరించింది. అట్టి దళారీ దోపిడీని తన్ని తరిమేసి రైతుని రాజుని చేయ్యాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నేరుగా రైతుల నుండి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో,డ్వాక్రా సంఘాల సహకారంతో ఐకేపీ అధికారులతో పంట ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతులకు బాసటగా నిలుస్తున్నారన్న సంగతి వాస్తవమే కానీ.. అదే ధాన్యం కొనుగోళ్లలో కొందరు ఐకేపీ విఓఏ అధికారులు రైతుల సొమ్మును యమ దర్జాగా కాజేస్తూ అవినీతికి పాల్పడుతున్న దౌర్భాగ్య వ్యవహారం డ్వాక్రా వ్యవస్థతోపాటు,ప్రభుత్వానికి కళంకంగా దాపరించిందన వ్యవహారంపై కలెక్టర్ సారూ..రైతు కష్టాన్ని దోచుకున్న ఐకేపీ అధికారుల అవినీతి అడ్డే లేదా అని కొణిజర్ల మండల రైతులు ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు . ఖమ్మం కి ఆనుకొని ఉన్న కొనిజర్ల మండలంలో పలు గ్రామాల్లో గత రెండు సంవత్సరాలుగా ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇచ్చే ట్రక్కు సీట్లను, కొందరు వివోఏలు సొంతంగా మార్చుకొని లక్షల రూపాయలు దోచుకున్న దోపిడి వ్యవహారంపై వార్తాపత్రికలో వరుస కథనాలు రాస్తూ.. బట్ట బయలు చేసిన సంగతి విధితమే.. ఇట్టి అవినీతి వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి ఎంక్వయిరీ చేసి అవినీతి జరిగింది వాస్తవమేనని నిజాలు నిగ్గు తేల్చి, అనంతరం అవినీతికి పాల్పడ్డ అధికారుల దగ్గర నుండి డబ్బులు రికవరీ చేసి రైతులకు ఇప్పించేలా సంబంధిత వివోఏలకు ఆదేశించినా కూడా, వారు దోచుకున్న రైతుల సొమ్మును రైతులకు ఇవ్వకుండానే ఇచ్చినట్లు సంతకాలు ఫోర్జరీ చేసి మరీ రిపోర్టు తయారు చేసి ఏపీఎం కి సమర్పించి ఆయన్ని సైతం నమ్మేలా బురిడీ కొట్టించి మరీ సంతకాల రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. అది నమ్మిన ఏపీఎం చిన్న వెంకటేశ్వర్లు జరిగిన వాస్తవ అవినీతిపై డిఆర్డిఓ పిడి కి రిపోర్ట్ రాసి పంపడంజరిగింది. ఇలా ఐకెపిలో జరిగిన అవినీతి బాగోతంపై ఉన్నతాధికారులు తయారుచేసిన రిపోర్టు అంతా తప్పులు తడకే అని రైతులు ఏపీఎం సాక్షి గా తెలపడం గమనార్హం. ఇంత జరిగినా కూడా అవినీతికి పాల్పడ్డ వివోఏలపై ,చట్టపరమైన,శాఖా పరమైన చర్యలు తీసుకోకపోవడం వెనుకున్న ఆంతర్యమేంటని, రైతుల దోచుకుంటున్నా అడ్డే లేదా, రైతుల రెక్కలు కష్టాన్ని పట్టించుకోరా అంటూ ఆవేదన చెందున్నా,సంబంధిత ఉన్నతాధికారులు స్పందించిన దాఖలాలు లేకపోవడం గమనార్హం. ఇట్టి వ్యవహారంపై రైతులు మాట్లాడుతూ రెక్కల కష్టాన్ని రెండేళ్లుగా దోచుకున్న అవినీతి వివోఏలపై చర్యలు తీసుకోకపోవడంతో,అధికారులేవారికి కొమ్ముకాస్తూ కాపాడుతున్నట్లుందని విమర్శిస్తూ. జిల్లా కలెక్టర్ గారూ..ఇట్టి ఐకేపీ అవినీతి అధికారుల బాగోతంపై ఓ కన్నేసి అడ్డుకట్ట వేసి , చెర్యలు తీసుకొని,మా డబ్బులు మాకు ఇప్పించి మా కష్టాన్ని ఆదుకోని, రైతుల క్షేమాభివృద్ధికి పాటుపడాలని కోరుతున్నారు..



## ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకుడు నామా నాగేశ్వరరావు.

**ఘనంగా మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు.**

**వైరా నియోజకవర్గ నాయకులు బాదావతు బాలాజీ.**

*ఏన్కూరు,మార్చి 15, ప్రభాతవార్త :*

ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకుడు ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు అని వైరా నియోజకవర్గ నాయకులు బాదావతు బాలాజీ కొనియాడారు.ఖమ్మం మాజీ ఎంపీ..బీఆర్ ఎస్ సీనియర్ నేత నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఘనంగా మం డల వ్యాప్తంగా నిర్వహించారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రధాన సెంటర్ నందు ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు జ న్మదిన వేడుకలను ఏన్కూరు మండల అధ్యక్షుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వే డుకలకు ముఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ నాయకులు బాదావతు బాలా జీ పాల్గొన్నారు.ముందుగా మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి..మితా యిలు పంపిణీ చేసి..మండల ప్రజా తరుపున ఖమ్మం మాజీ ఎంపీ నామా నా గేశ్వరరావుకు జన్మదిన శుభాకా ంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాదావతు బాలాజీ మాట్లాడుతూ. .తెలంగాణ రాష్ట్ర సాధనలో నామా నాగేశ్వరరావుపా త్ర చాలా కీలకమైన దని..మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మార్గదర్శకములో పనిచేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి పదములో నడిపించిన ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతు న్నామని ఆయన తెలిపారు.నామా నాగేశ్వరరావు ఇలాంటి పుట్టినరోజులు ముమ్ముందు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తు న్నామని ఆయన అన్నారు.నామా నాగేశ్వరరావు నిండు నూరేండ్లు ఆయు రారోగ్యాలతో.. సుఖ సంతోషాలతో వర్థిల్లాలని ఆయన ఆకాంక్షి ంచారు.ఈ కా ర్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు యంత్రాతి మోహన్ రావు నామా వెంక య్య, ఆళ్ల సుబ్బారావు,పూర్ణ కంటి నాగరాజు,గడ్డం వెంకటేశ్వర్లు, భూక్యా బా లాజీ నాయక్,కూరాకుల వెంకటేశ్వర్లు,పొన్నం హరికృష్ణ,భూక్య శివ,పూనెం కృష్ణ,ఎస్.కె కాశీం,చిర్రా వెంకన్న,మాదినేని సాయి,దేవ దాస్,వాసం భీమరా జు, బానోతు బద్రు,బానోతు లక్ష్మ,బానోతు కిషన్ ,కొమ్మ గిరి చిరంజీవి,జొన్న లగడ్డ బాబురావు,మిర్యాల రామారావు, భూక్య సంపత్ కుమార్,బాదావతు నగేష్,రావి వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.



## రైతు భరోసా విడుదల చేయాలి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**భూ భారతి లో సాధాబైనమా పరిష్కారం చేయాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

*కామేపల్లి,మార్చి 15 ప్రభాతవార్త :*

రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని ,భూ భారతి పోర్టల్ లో సాధాబైనమా దరఖాస్తులు పరిష్కారం చేసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.ఆదివారం కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామం లో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రబీ సీజన్ రైతు భరోసా విడుదల చేయకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని పంట పెట్టుబడి సహాయం పంట కాలం చివరి దశకు వచ్చిన విడుదల చేయకపోవడం శోచనీయం అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా లో లక్షల ఎకరాల విస్తీర్ణంలో రెండోవ పంట మొక్కజొన్న సాగు చేయడం జరిగింది అని మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలకు రూ. 2400 రైతులు లభించడం లేదని కేవలం 1700 లో ను ధరకు ప్రైవేటు వ్యాపారుల రైతులు దగ్గర నుంచి కొనుగోలు చేయడం జరుగుతుంది అని రైతులు క్వింటాలకు 700,800 వందల రూపాయలు నష్టపోతున్నా రని అన్నారు.వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి అని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి పోర్టల్ లో సాధాబైనమా దరఖాస్తులు పరిష్కారం కాలేదు అని వెంటనే భూ సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, జిల్లా సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం, గుండా సత్యనారాయణ రెడ్డి, అంబటి శ్రీనివాస్ రెడ్డి, బాదావత్ శ్రీనివాసరావు, బాలకృష్ణ, మేడా నాగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






## వైరా పట్టణంలో ఘనంగా నామ జన్మదిన వేడుకలు..

**పాల్గొన్న టిఆర్ఎస్ శ్రేణులు**

*వైరా టౌన్ మార్చి 15 (ప్రభాతవార్త)*

తెలంగాణ ప్రజల అజాతశత్రువు నామా నాగేశ్వరావు అని. వైరా మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు జిల్లా నాయకులు కట్ట కృష్ణార్జున రావు అన్నారు. ఆదివారం వైరా పట్టణంలో స్థానిక రింగ్ రోడ్ సెంటర్లో గల ఇండోర్ స్టేడియం వద్ద నామ నాగేశ్వరావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మితాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తొలుత ఓటు వేసి తెలంగాణ రాష్ట్రం సిద్ధించేందుకు కృషి చేసిన మహా నాయకుడు నామా నాగేశ్వరావు అని అన్నారు. ఆయన తండ్రి నామా ముత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ కు యూనిఫాం అందించిన ఘనత ఆయనని అన్నారు. గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా ట్యాంకర్లతో త్రాగునీటిని పంపిణీ చేసిన ఘనత నామాది అన్నారు. ఈ కార్యక్రమంలో లకావత్ గిరిబాబు, జిల్లా నాయకులు షేక్ లాల్ అహ్మద్, కామినేని శ్రీనివాసరావు, వైరా మున్సిపల్ కౌన్సిలర్లు దొంతబోయిన వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, బత్తుల శ్రీనివాసరావు, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, మద్దెల రవి, పట్టణ అధ్యక్షులుఅప్పం సురేష్, నూకల వాసు,కారుకొండ బోస్, మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు

## ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికులదే భూమిక..

**సర్పంచ్ గూదే పుష్పావతి..**

*కొణిజర్ల మార్చి 15 ప్రభాత వార్త :*

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజారోగ్య పరిరక్షణలో ముఖ్య భూమిక పోషించేది పారిశుధ్య కార్మికులేనని స్థానిక కొణిజర్ల పంచాయతీ సర్పంచ్ గూదే పుష్పావతి అన్నారు. ఆదివారం నాడు మండల కేంద్రం కొణిజర్ల పంచాయతీలో ప్రజాప్రభుత్వం సంకల్పించిన 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీని పరిశుభ్రంగా తీర్చి దిద్దుతున్న పారిశుధ్య కార్మికులను స్థానిక సర్పంచ్ గూదే పుష్పావతి, సెక్రటరీ మూకర రమేష్,జిల్లా కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు లు శాలువాలలో సన్మానించి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిత్యం పరిసరాల పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజారోగ్యానికి బాటలు వేయడంలో పారిశుధ్య కార్మికులు కీలక భూమిక పోషిస్తూ,కృషి చేస్తున్నందుకు అభినందనీయమని,వారి సేవలను కొనియాడి,ముమ్ముందు కూడా ఇలానే గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేలా భాగస్వాములు కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గూదే ఉపేందర్, ఉప సర్పంచ్ కొనకంచి మోషే, పంచాయతీ గుమ్మస్తా శ్రీను,పలువురు పారిశుధ్య కార్మికులు ఉన్నారు.



## తెలంగాణ ఉద్యమంలో కళాకారులు కధం తొక్కారు...

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్..**

**సత్తుపల్లి మార్చి 15 ప్రభాతవార్త:**

రాష్ట్రం ఏర్పాటు కోసంతెలంగాణ మలిదశ ఉద్యమంలో కళాకారుల పాత్ర చిరస్మరణీయమని, తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు వాళ్ల చరిత్రను ఎవరు చెరపలేరని, కాలికి గజ్జి కట్టి ఆట,పాటలతో గ్రామ గ్రామాన తిరుగుతూ ఆనాడు తెలంగాణ ప్రజానీకాన్ని చైతన్యపరిచి రాష్ట్ర సాధనలో చిరస్మరణీయంగా నిలిచిపోయారు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్అన్నారు .అదేవిధంగా బీసీల రాజ్యాధికార ఉద్యమంలో కూడా బీసీలను చైతన్యపరుస్తూ రాజ్యాధికార ఉద్యమంలో కీలకంగా పని చేయాలని ఆయన కళాకారులను విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లి పట్టణంలోని ఏం సూర్ రోడ్లో గల నియోజకవర్గ బిసి కార్యాలయంలో ఆదివారం జరిగిన నియోజకవర్గ కళాకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపుశ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై బీసీలు పార్టీలకతీతంగా ఐకమత్యంగా ఉండి సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరంబీసీ కళామండలి సత్తుపల్లి పట్టణ అధ్యక్షులుగా తమ్మిశెట్టి గణేష్ బాబును, బీసీ కళామండలి వేంసూర్ మండల అధ్యక్షులుగా ఎస్.కే రహీమ్ ను, బీసీ కళామండలి పెనుబల్లి



మండల అధ్యక్షులుగా గునుగుంట లక్ష్మి నారాయణ కు నియామక పత్రాలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, ప్రముఖ దంత వైద్యులు నూతలకంటి పెద్దిరాజు, యువజన సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కోమటి తిరుమల రావు, యువజన సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి మారేశ్వర రావు, ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం సత్తుపల్లి మండల అధ్యక్షులు మారగాని రాంబాబు, రజక సంఘం రాష్ట్ర నాయకులు తెలగారపు అప్పారావు, రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు విరివాడ నాగభూషణం, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ గౌరవసలహాదారులువెంకటేశ్వరరావు,గంధం శ్రీనివాసరావుతో పాటుగా పెద్ద ఎత్తున కళాకారులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ దేశ రక్షణకు దోహదపడుతుంది....

**- సత్తుపల్లిలో ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు..**

**సత్తుపల్లి మార్చి 15 ప్రభాతవార్త:**

జాతి నిర్మాణంలో బాధ్యతాయుతమైన పాత్ర పోషించడమే ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) ధ్యేయమని ఆ సంఘ రాష్ట్ర బాధ్యులు అప్పాల ప్రసాద్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం స్థానిక లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో "జాతి సేవలో వందేళ్లు" కార్యక్రమం జరిగింది. ఖమ్మం జిల్లా సంఘచాలక్ లక్కినేని ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొనగా అప్పాల ప్రసాద్ మాట్లాడుతూమతం పేరుతో విధ్వంసం జరగకుండా దేశాభివృద్ధికి దోహదపడటమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని అన్నారు . ఆర్ఎస్ఎస్ ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సంస్థగా దేశ స్వాతంత్ర పోరాట సమయంలో ఏర్పడిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలలో క్రమశిక్షణ, దేశభక్తి ,సేవ భావం, ఆత్మస్థైర్యం నింపుతుందన్నారు. భరతభూమి విశ్వ గురువుగా కీర్తి పొందడానికి ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందన్నారు. అనంతరంలక్కినేని ప్రసాద్ మాట్లాడుతూశత జయంతి ఉత్సవాలు సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఐదు ఆదర్శ నియమాలను కార్యకర్తలకు బోధిస్తుందని పేర్కొన్నారు. అవి హక్కులతో పాటు బాధ్యతలు గుర్తు ఎరగడం, పర్యావరణ పరిరక్షణకు పాటుపడడం, స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండడం, అన్ని కులాలను ఆదరించడం, మంచిని స్వీకరించడం, ఆపదలో ఉన్నవారికి సహాయాన్ని అందించడం అని లక్కినేని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంఘ సాలక్ కోరుకొండ




వెంకటేశ్వరరావు, జిల్లా కార్యనిర్వాక బాధ్యులు పొన్నగంటి ప్రసాదరావు, కూసం పోడి శ్రీనివాసరావు, సోమరాజు శివరాంప్రసాద్, న్యాయవాది కొండపల్లి విజయకుమార్, బిజెపి జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, దేవరపల్లి శ్రీనివాసరావు ,భువనగిరి కృష్ణారావు, సత్తుపల్లి, అశ్వారావుపేట ప్రాంతాల ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



## పోచారంలో రక్తదాన శిబిరం

**- తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఏర్పాటు చేసిన సర్పంచ్ కట్ట ధనమ్మ**

**కల్లూరు మార్చి 15, ప్రభాతవార్త :**

రక్తహీనత వ్యాధి తలసేమియా వ్యాధిగ్రస్తుల పిల్లల కోసం మండల పరిధిలోని పోచారం గ్రామపంచాయతీ నందు గ్రామ సర్పంచ్ కట్టా ధనమ్మ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ పర్యవేక్షణలో దాతల నుండి రక్తాన్ని స్వీకరించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ కట్టా ధనమ్మ మాట్లాడుతూ తల సేమియా పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి సామర్థ్యాన్ని బట్టి నెలలో కనీసం రెండుసార్లు రక్తాన్ని ఎక్కించాల్సి ఉంటుందని అటువంటి పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరు మానవత్వంతో స్పందించి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు. మనం చేసే చిన్న సహాయం ఒక పిల్లాడి జీవితాన్ని నిలబెడుతుందంటే అంతకంటే మించిన మానవత్వం



ఏముంటుందని అన్నారు. కళ్ళముందే కొడుకు అనారోగ్యంతో తల్లడిల్లుతుంటే తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమన్నారు.కొంతమందికి రక్తదానం చేయాలని ఉన్నప్పటికీ రక్తదాన విషయంలో లేనిపోని అపోహలతో ఆలోచనలు చేస్తుంటారని కానీ ఒకసారి రక్తదానం చేసిన వ్యక్తి మరల మూడు నెలల తర్వాత నిరభ్యంతరంగా రక్తదానం చేయొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్,సంకల్ప సేవా సంస్థ నిర్వాహకులు రవిచంద్ర,తాళ్లూరి శ్రీను, రాఘవరావు, భద్రం,రమేష్, ప్రసాదరావు, జనార్ధన్,వేల్పుల జానీ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుమార్తె లవ్లీ జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి మార్చి 15 ప్రభాతవార్త :**

సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ల కుమార్తె నీలోత్పలా ( లవ్లీ ) పుట్టినరోజు వేడుక కార్యక్రమం ఆదివారం మట్టా నివాసం లో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలోనీలోత్పలకి అభిమానుల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మట్టా దంపతులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మట్టా కుటుంబ సభ్యులు..






## రాష్ట్రంలో "తెలుగుదేశం" పాలన కోరుకుంటున్న ప్రజలు....



**- ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించిన నందమూరి సుహాసిని**

**సత్తుపల్లి మార్చి 15 ప్రభాతవార్త :**

పేద ప్రజల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ పాలన కోసం తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని పేర్కొన్నారు.సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏం సూర్ మండలం లచ్చన్న గూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ, ఎన్టీఆర్ అభిమానులు నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఆదివారం సాయంత్రం నందమూరి సుహాసిని చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సుహాసిని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పాలనలో నాడు ముఖ్యమంత్రి గా ఎన్.టి.రామారావు బడుగు బలహీన వర్గాల,పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఆనాడు కిలో రెండు రూపాయల పథకం, వృద్ధులకు పింఛన్లు, నేడు పేద ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఆమె అన్నారు. తెలుగుదేశం పాలనలో ముఖ్యమంత్రిఎన్టీ రామారావు పాలన రంగంలో ఎన్నో సంస్కరణలు చేశారని, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మండలాలు ఏర్పాటు, మహిళల కు ఆస్తిలో సగభాగం తీసుకొచ్చారని, ఇలాంటి ఎన్నో సంస్కరణలు, రాజకీయ రంగంలో మహిళలకు స్థానం కల్పించిన మహనీయుడు ఎన్టీ రామారావు అని సుహాసిని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు కోరుకున్నట్లు తెలుగుదేశం పాలన తీసుకు రావటానికి తాము శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని మీరు కూడా అదే కృషితో పనిచేసే తిరిగి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి మీరు కూడా భాగస్వాములు కావాలని నందమూరి సుహాసిని తెలుగు తమ్ముళ్లు, తెలుగు మహిళను కోరారు. యంసూరు కరువు ప్రాంతం అయినప్పటికీ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు కెనాల్ ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు వస్తుందని ఆనాటి పథకాలే నేడు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయాయని తిరిగి ఆయన పాలన చూడాలంటే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని నందమూరి సుహాసిని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, తెలుగు రైతురాష్ట్రఅధ్యక్షులు కాపా కృష్ణమోహన్, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు వనమా వాసు ,మందలపు సుధాకర్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు భాస్కరరావు, సత్తుపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కేతినేని హరీష్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భీమిరెడ్డి మురళి రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షులు మోరంపూడి చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ అనుబంధ రాష్ట్ర తెలుగు మహిళా నాయకురాలు చలసాని ఝాన్సీ, పోట్రూ సరస్వతి, మోరంపూడి అరుణ రవి, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు బొంతు విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ చక్రధర్ రావు, తెలుగుదేశం సీనియర్ నాయకులు బండి గురునాథరెడ్డి, వెల్ది జగన్మోహన్రావు, రాసూరు గంగరాజు, పైజుద్దీన్, తెలుగుదేశం పార్టీ నాయకులు,ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# విద్యా కుసుమం రేణుకకు వీల్ చైర్ సౌకర్యం కల్పించాలి..

### బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

*కూసుమంచి, మార్చి15 (ప్రభాతవార్త) :*

అంగవైకల్యం ఉన్న విద్యార్థులపట్ల మండల విద్యాధికారి వ్యవహరిస్తున్న తీరు ఆయన చిత్తశుద్ధిని ప్రశ్నిస్తుందని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి విమర్శించారు. కూసుమంచి మండలకేంద్రంలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యా కుసుమం రేణుక తన అంగవైకల్యం జయించినప్పటికీ, అధికారుల నిరక్ష్యం, అలసత్వం ముందు ఓడిపోయింది. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి పదవ తరగతి పరీక్షలకు పకడ్బంది ఏర్పాట్లు చేసినప్పటికీ కూసుమంచి మండల అధికారుల పనితీరుతో వారికి ప్రభుత్వ విద్యపట్ల, ప్రభుత్వ లక్ష్యంపట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో తేటతెల్లం అవుతుంది. ఒక అంగవైకల్యం ఉన్న విద్యార్థి పదవ తరగతి వరకు చదువుకుని పబ్లిక్ పరీక్షలకు హాజరవుతుంటే ఆమెకు కనీస సౌకర్యాలు కల్పించలేదంటే అధికారుల నిరక్ష్యం కాదా..? అని మండలవాసులు ప్రశ్నిస్తున్నారు. పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులలో ఎవరైనా ప్రత్యేక అవసరాలు ఉన్నవారు ఉన్నది లేనిది ఉపాధ్యాయులకు, ఎంఈవోకు తెలియకుండా ఉంటుందా...? అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైకల్యం ఉన్న విద్యార్థినికి భవనం పై అంతస్థులో సీటు కేటాయించడం, వీల్ చైర్ సౌకర్యం కల్పించకపోవడం వారి అలసత్వానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. రేణుక తన తల్లి సహాయంతో అంగవైకల్యంను మనోధైర్యంతో, గుండె నిబ్బరంతో పరీక్షలు మంచిగా రాసి ఉన్నతశిఖరాలు అధిరోహించాలని కోరారు. విధినిర్వహణలో అలసత్వం వహించిన అధికారుపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోకన్వీనర్ గా పసుమర్తి శ్రీనివాస్ నియామకం

*నేలకొండపల్లి మార్చి 15 ప్రభాతవార్త:*

ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా కోకన్వీనర్ గా నేలకొండపల్లి గ్రామంకు చెందిన పసుమర్తి శ్రీనివాస్ నియామకమైనారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ స్పోక్ పర్సన్,తెలంగాణా రాష్ట్ర ఇన్ ఛార్జ్ ప్రియాంక కక్కర్ అదేశాల మేరకు తెలంగాణా రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు, వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా రాము గౌడ్, స్టేట్ జనరల్ సెక్రటరీ షేక్.అన్సారీ ఈ నియామకం చేశారు.ఈ సందర్భంగా పసుమర్తి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని చెప్పారు. జిల్లాను అభివృద్ధి చేయడంలో, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో జిల్లా లో ఉన్న ముగ్గురు మంత్రులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో అమ్ ఆద్మీ పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. తనపై ఎంతో నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన అమ్ ఆద్మీ పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా నామా నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు

*నేలకొండపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్షనేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులునామా నాగేశ్వరరావు పుట్టిన రోజు వేడుకలు ఆదివారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ నామా నాగేశ్వరరావు గెలిచినా, ఓడినా నిరంతరం ప్రజల మధ్యే ఉండి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు డాక్టర్. నాగుబండి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి ఎండి. వాజిద్, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ్ర, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు లింగం యలమంద, పాపినేని వెంకటనారాయణ, ఆకుల వెంకయ్య, సిహెచ్.వెంకటేష్, నాగేశ్వరరావు, మాదాసు ఆదాం, కాటూరి ప్రసాద్, సిద్దు, భార్గవ్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపును ఓర్వలేకనే అసత్య ఆరోపణలు..

### .కావాలనే అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు:

### ఇస్లావత్ తండా సర్పంచ్, ఇస్లావత్ సునీత

*తిరుమలాయపాలెం,మార్చి15(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఇస్లావత్ తండా వార్డు సభ్యుడు రాజా సర్పంచ్ ఆమె భర్త ఇద్దరు తనపై దాడి చేశారని, అలాగే పంచాయతీ కార్యదర్శి తన సంతకాలను ఫోర్జరీ చేస్తున్నాడని శనివారం స్థానిక పోలీస్



స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై ఆదివారం సర్పంచ్ సునీత స్పందించారు. వార్డు సభ్యులు ఇస్లావత్ రాజా కావాలనే మాపై సత్య ఆరోపణలు చేస్తున్నారని గ్రామ సర్పంచ్ ఇస్లావత్ సునీత పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ సర్పంచిగా గెలుపొంది గ్రామానికి చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక స్థానిక నాయకుల చెప్పుడు మాటలతో, వార్డు సభ్యులు అసత్య ఆరోపణలు మాపై చేస్తున్నారని వారు తెలిపారు. గ్రామ సభ సమావేశంలో ఎటువంటి గొడవలు జరగలేదని, సమావేశం అనంతరం రోడ్డుపై కావాలనే రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని తెలిపారు. వారే గొడవ చేసే ప్రయత్నం చేసినప్పటికీ ఎంతో సహనంతో మేము ఉన్నామన్నారు. కార్యదర్శి పై అసత్య ఆరోపణలు కూడా వారికి తగదని అన్నారు. మెజార్టీ వార్డు సభ్యులు మా వైపు ఉన్నప్పుడు ఇతరుల సంథకాలను ఫోర్జరీ చేయవలసిన అవసరంలేదని స్పష్టం చేశారు. వారు చేసిన ఆరోపణలు కేవలం నిర్ధారణ లేనివని ఈరోజు పోలీసుల విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. ఇకనైనా ఇలాంటి అసత్య ఆరోపణలు మానుకొని గ్రామ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

## నేడు పాలేరు సంత వేలంపాట..

*కూసుమంచి, మార్చి 15 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో నిర్వహించే వారాంతపు సంత వేలంపాట నేడు నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి హరీష్ ఆదివారం ఓ ప్రకనటలో తెలిపారు. మార్చి 6వతేదీన వాయిదా పడటంతో నేడు (సోమవారం) వేలంపాట నిర్వహించ తలపెట్టినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్నవారు పాటలో పాల్గొనదలచిన వారు ఇంతకుముందే తెలియజేసినట్లుగా నియమనిబంధనలకు లోబడి వేలంపాటలో పాల్గొని విజయవంతం చేయవల్సిందిగా కోరారు.




## బహుజన హితమే కాన్షీరామ్ అభిమతం

*నేలకొండపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:*

బహుజన హితమే కాన్షీరామ్ అభిమతమని బుద్ధిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు పెద్దపాక వెంకట్ వెల్లడించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల ఆరాధ్య దైవం కాన్షీరామ్ అని ఆయన చెప్పారు. ఆదివారం భైరవునిపల్లి గ్రామం



నందు బుద్ధిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో కాన్షీరామ్ 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..తొలుకాన్షీరామ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దపాక వెంకట్ మాట్లాడుతూ దేశం లోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ అడుగు జాడల్లో కాన్షీరామ్ ముందుకు సాగారని ఆయన కొనియాడారు.బహుజనులకు ఓటు విలువ తెలిసేలా చేసి అభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు కాన్షీరామ్ చిరస్మరణీయుడనీ అన్నారు.ఈ కార్యక్రమంలో బుద్ధిస్ట్ సొసైటీ జిల్లా నాయకులు పగిడికత్తుల ఈదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరికంటి రమేష్, గండు సైదులు, సిపిఐ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి బాలెబోయిన వేంకటేశ్వర్లు, సిపియం నాయకులు పెద్దపాక మల్లేశ్వరరావు, జానపద కళాకారుడు పెద్దపాక విజయ్ కుమార్, పెద్దపాక సైదులు, కుక్కల వెంకన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అహ్మద్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణి

### నాలుగు గ్రామాల్లో పంపిణి చేసి ఔదార్యం చాటుకున్న ఖదీర్‌పాషా

*తల్లాడ, మార్చి 15, ప్రభాతవార్త*

తన తండ్రిపై ఉన్న మమకారంతో ట్రస్ట్ ఏర్పాటు చేసి నాలుగు గ్రామాల ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేసి ఔదార్యం చాటుకున్నారు రియల్ ఎస్టేట్ వ్యాపారి ఖదీర్ పాషా. రెండు దశాబ్దాల క్రితం సాధారణ జీవితం గడిపిన ఖదీర్‌పాషా తన తండ్రి అహ్మద్ మరణానంతరం ఆయన పేరున ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. తన తల్లి బీజాన్‌బి స్వాతంత్ర్య సమరయోధురాలు. సాధారణ జీవితం గడిపిన ఖదీర్‌పాషా వ్యాపార రంగంలో స్థిరపడటంతో పండుగల సమయంలో తాను అనుభవించిన బాధను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం రంజాన్ పండుగకు ముందు తన సోదరుడు అక్బర్ తన కుమారుడు జానిపాషాలతో తల్లాడ, నారాయణపురం, మల్లారం, కొడవటిమెట్ట, వెంకటాపురం గ్రామాలలో ముస్లిం సోదరులకు ఆదివారం ఆయా గ్రామాల్లోని మసీద్‌ల వద్దకు వెళ్ళి రంజాన్ తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా ఖదీర్ పాషా మాట్లాడుతూ తాను పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే ఏకైక లక్ష్యంతో తండ్రి జ్ఞాపకార్థం తన సంపాదనలో కొంత భాగం సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకుని కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రంజాన్ పండుగ అంటే ముస్లిం సోదరులకు ఖర్చుతో కూడుకున్న పండుగ అని తన వంతు కర్తవ్యంగా ఈ కార్యక్రమం ద్వారా ముస్లిం సోదరులకు తోఫా అందజేయడం జరిగిందని, ఆర్థికంగా ఉన్న వారు మరి కొన్ని గ్రామాల్లో తోఫా అందజేస్తే గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖదీర్ సోదరుడు షేక్ అక్బర్, షేక్ మస్తాన్, షేక్ ఈసుబ్, ఎండి. బహదూర్, అన్వర్ పాషా, షేక్ మెహరాజ్, షేక్ కమల్, మౌలాలి, షరీఫుద్దీన్, సిలార్, షేక్ హుస్సేన్, గఫూర్, మక్బుల్, మహబలి, పాల్గొన్నారు.



# లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలి





## ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి కావాలి..

## ఫ్యాక్టరీ సమీపంలో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు చర్యలు

## మంత్రి తుమ్మల

**కొణిజర్ల మార్చి 15 ప్రభాతవార్త :**

ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం కొణిజెర్ల మండలంలో పర్యటించి అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆయిల్ పామ్ మొక్కలు తీసుకొచ్చి మొదటిసారిగా నాటడం జరిగిందని అన్నారు. అప్పటివరకు మనకు ఈ పంట లేదని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కూడా ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం అనుమతులు తాను సాధించినట్లు మంత్రి అన్నారు. ప్రతి ఎకరానికి 51 వేల రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు. పంటల మార్పిడి చేసుకోలేకపోతే రైతులు ఇబ్బందులు పడతారని, ధాన్యం కొనుగోలును కేంద్ర ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తున్నదని తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలో వరి పంట వేయకపోతే డబ్బులు ఇస్తున్నారని అన్నారు. యూరియా అధిక వాడకం వల్ల పంజాబ్ లో క్యాన్సర్ ఎక్కువ అయిందని, ప్రస్తుతం మన దగ్గర కూడా యూరియా ఎక్కువగా వాడుతున్నామని దీనివల్ల నష్టాలు వస్తాయని అన్నారు. పంటల మార్పిడి విధానం రైతులు తప్పని సరిగా అనుసరించాలని లేని పక్షంలో చాలా నష్టాలు వస్తాయని మంత్రి అప్రమత్తం చేశారు. మల్టీ నేషనల్ కంపెనీ గోద్రెజ్ వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించిందని, ఏపీలో గతంలోనే ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఖమ్మంలో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ తో పాటు ఇక్కడ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో సీఎం రేవంత్ చేతుల మీదుగా జరిగే నూతనంగా నిర్మించిన నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్స వానికి రైతులందరూ వెళ్లాలని, అక్కడ 3 రోజుల పాటు వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని అన్నారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు కంపెనీలకు ప్రభుత్వం నుంచి సంపూర్ణంగా సహకారం అందిస్తామని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కోసం రైతుల దగ్గర్నుంచి భూమి తీసుకునే సమయంలో వారు సంతోషంగా ఉండేలా పరిహారం అందించాలని మంత్రి ఆదేశించారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటు చేయడం ద్వారా దేశ రైతాంగానికి ఉపయోగపడుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. అకాల వర్షాలు, కరువు కాటకాలకు తట్టుకొని నిలబడే పంట ఆయిల్ పామ్ అని అన్నారు. మిర్చి, మొక్క జొన్న, చివరికి వరిలో కూడా అంతర్ పంట కింద సాగు చేసి మొదటి 3 సంవత్సరాలు ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. ధాన్యం పంట సాగు వైపు కాకుండా వక్క, జాజి, ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటల వైపు రైతులు దృష్టికి సారించాలని అన్నారు. కష్టాలు లేకుండా తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం వచ్చే పంట ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ మాత్రమేనని అన్నారు. సీడ్ గార్డెనింగ్కు సంబంధించి ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలం రైతులను ఒప్పించి నెలాఖరు నాటికి సేకరణ చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ వద్ద రోడ్లు, సబ్ స్టేషన్ సకాలంలో అందేలా చూడాలని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రావడం ద్వారా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ త్వరగా పూర్తి చేసుకొని ప్రారంభించుకునే విధంగా అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు జిల్లాలో క్రమంగా పెరుగుతుందని, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక రైతాంగానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, తహశీల్దార్ నారపోగు అరుణ,ప్రాజెక్ట్ డిజిఎం., సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



# జనగణన పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం మార్చి 15, ప్రభాత వార్త:**



శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, జనగణన2027 ను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన గణన అధికారి అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులకు చేపట్టిన 3 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జనగణన సమాచారం వివిధ పథకాల రూపకల్పన, నియోజకవర్గాల పునర్విభజన, ఓటరు నమోదు ప్రక్రియ లో ఎంతో కీలకమని అన్నారు. జనగణన ఎన్యుమరేషన్ బ్లాక్ ఎంపిక ప్రక్రియ చేయాలన్నారు. జనగణన లో తొలిసారిగా డిజిటల్ ఆధారంగా గణన ప్రక్రియ, పౌరులు వెబ్ ఆధారంగా తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకొనే అవకాశాన్ని కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో ఇండ్ల జాబితా ప్రక్రియ ను 11 మే, 2026 నుండి 9 జూన్, 2026 వరకు, రెండవ దశలో జనగణన ఫిబ్రవరి, 2027 నెలలో జరుగునని కలెక్టర్ అన్నారు. శిక్షణ లో ఛార్జ్ అధికారులైన తహశీల్దార్లు, అదనపు ఛార్జ్ అధికారులైన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మునిసిపల్ పరిధిలోని మునిసిపల్ కమిషనర్లు, మేనేజర్లు హాజరుకాగా, డైరెక్టరేట్ జనగణన విభాగం సంయుక్త సంచాలకులు శ్రీకాంత్, మాస్టర్ ట్రైనర్ రవికుమార్ శిక్షణ ను ఇవ్వనున్నారు. శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా గణనాధికారి ఏ. శ్రీనివాస్ ఏ. శ్రీనివాస్ సమన్వయం చేస్తూ, జనగణన యొక్క ప్రాముఖ్యత, ఇందులో వివిధ అధికారుల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

## ప్రజా సేవలో ముందుండే నాయకుడు

## నామ: ఎమ్మెల్సీ తాత మధు

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా

## మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :**



బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాత మధుసూదన్ కేక్ కట్ చేసి నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాత మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావుకు జిల్లా పార్టీ తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో నామ చేసిన కృషిని కొనియాడారు. ప్రజా జీవితంలో మరింత సేవ చేస్తూ, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం, కేటీఆర్ నాయకత్వంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, పగడాల నరేందర్, మాజీ సర్పంచ్ మెంటెం రామారావు ఆధ్వర్యంలో ఖమ్మం జీవన్ సంధ్య వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఖమ్మం, సత్తుపల్లి, పాలేరు, వైరా, మధిర, కొత్తగూడెం, అశ్వారావుపేట తదితర నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. అనాధ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పేదలకు భోజనం అందించేందుకు పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషాబోయిన వీరన్న, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, తోట రామారావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, భాషాబోయిన వీరన్న, కనగాల వెంకట్రావు, నాయకులు బోజెడ్ల రాంమోహన్, పెనుగొండ ఏడుకొండలు, తన్నీరు రవి, ముత్యాల వెంకటఅప్పారావు, కోటి అనంతరాములు, బంకా మల్లయ్య, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, మందడపు వెంకటేశ్వరరావు, కోడె బాబు, కనగాల వెంకటేశ్వర్లు, నామ వెంకన్న, కొత్తపల్లి నాగార్జున, కోటేష్, బలుసు మురళి కృష్ణ, మహమ్మద్ రఫీ, మహిళా నాయకురాలు చిత్తారు ఇందుమతి, ఎమ్మెల్సీ తాత మధు పీఏ సుమంత్, మాజీ ఎంపీ నామ వ్యక్తిగత కార్యదర్శి గోపాళం నాగరాజు, యువ నాయకులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పగడాల రవి, షారుఖ్, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

